ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 10, జనవరి 2026 16 పేజీలు



# ఏజెన్సీకి కార్పొరేట్ మెడికేర్

ఇల్లందులో ప్రియాంక మేటర్నిటీ ప్రారంభం

పెద్ద నగరాలకే కాదు.. ఆధునిక వైద్యం ఇప్పుడు ఏజెన్సీ దరి చేరింది

పేదల ఆరోగ్యం మా లక్ష్యం.. ప్రియాంక మేటర్నిటీని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

స్త్రీ-ప్రసూతి, అత్యవసర సేవలు ఇల్లందులోనే.. నిపుణుల చేతుల్లో నాణ్యమైన చికిత్స

ఇల్లందు ప్రభాతవార్త జనవరి 9:

16వ పేజీలో...






# సీతారామ ఎత్తిపోతల ద్వారా జూన్ నాటికి.. నీళ్లిస్తాం

గత ప్రభుత్వం ఖమ్మం జిల్లాను నిర్లక్ష్యం చేసింది

బిఆర్ఎస్ 8500 కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరాకు సాగు నీరు అందించలేదు

భూ సేకరణకు 5000 కోట్లు ఖర్చు చేస్తున్నాం

చిత్తశుద్ధితో నీటి హక్కుల కోసం పోరాడుతున్నాం

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుపై సమీక్ష

దమ్మపేట, దమ్మపేట రూరల్ జనవరి 9 ప్రభాతవార్త : సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా జూన్ నాటికల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయనికి నీళ్లు అందిస్తామని నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లతో కలిసి దమ్మపేట మండలం గండుగులపల్లి సీతారామ ఎత్తిపోతల పథకం పంపు హౌస్ వద్ద సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 8500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు సాగునీరు అందించలేదన్నారు.

మూడు పంప్ హౌస్ లు పూర్తిచేసి రెండు జిల్లాలకు ఎత్తిపోతల ద్వారా నీళ్ల అందిస్తామన్నారు. సీతారామ కాలువలకు 19 వేల 324 కోట్లు ఖర్చు చేశామని, ఆరు లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో సీతారామ ఎత్తిపోతల పథకం నిరక్ష్యాన్లికి గురైందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి సీతారామకు నిధులు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసి పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. గోదావరి ,కృష్ణ నది జలాలపై బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ప్రాణహిత

2వ పేజీలో...



2వ పేజీలో...

# పెదవాగు గోదాట్లో కలిసి ఏడాదిన్నర

విభజన చట్టపు వంతులతో తెలంగాణా

ఎపి ఇవ్వకున్నా బాగుచేస్తామన్న ఇరిగేషన్ మాట నెరవేరలేదు

అక్కరకు రాని జాతీయ ఎస్టి కమీషన్ శ్రమ

పోలవరం ముంపు వంకతో చేతులెత్తేసిన పొరుగు పాలకులు

నాటి వార్త నేటి నిజం

## ఒక్క పైసా విదల్చని ఆంధ్రా

అశ్వారావుపేట/ప్రభాతవార్త

వేలాది రైతు కుటుంబాల ఆకలితీర్చి కామధేనువైన "పెదవాగు ప్రాజెక్ట్" గోదాట్లో కలిసి అటూఇటూగా ఏడాదిన్నర. 2024 జూలై 18 తెల్లారి 19 వతేదీవచ్చేసరికి, దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఎంతో శ్రద్ధతో కట్టించిన అన్నంగిన్నె



2వ పేజీలో...

మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సర్వే ఆధారంగానే టికెట్ల కేటాయింపు

సమన్వయంతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం

# సంపూర్ణ అభివృద్ధి పనులతోనే మధిర భవిష్యత్తు ఉజ్వలం

మధిర జనవరి 9 ప్రభాతవార్త

మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినప్పుడే ఈ ప్రాంతం భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మధిరలో పర్యటించిన ఆయన తొలుత మడుపల్లి గ్రామంలో పార్టీ జిల్లా అధికార

# నేత్రపర్వంగా రామయ్య రాపత్తు ఉత్సవం



16వ పేజీలో...

## సీతారామ ఎత్తిపోతల ద్వారా జూన్ నాటికి నీళ్లు ఇస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేవెళ్ల ప్రాజెక్టులకు 38 వేల కోట్లు ఖర్చుపెట్టి 16 లక్షల ఆయకట్టుకు సాగునీరు అందించామన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని కాంట్రాక్టర్లకు తెలిపారు. జూన్ నాటికి పనులు పూర్తి చేసి నీరు అందించాలని అధికారులు ఆదేశించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ప్రాజెక్టు కట్టిందని అది కూలిపోయిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాట్లాడుతూ రెండు జిల్లాల్లోని పినపాక, కొత్తగూడెం, సత్తుపల్లి, అశ్వరావుపేట కొంత ఇబ్బందులు ఉన్న పనులు పూర్తి చేసుకుంటే ఈ ప్రాంతాలకు ఎత్తిపోతల ద్వారా ఈ సంవత్సరం నీళ్లు ఇచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనం అడిగిన రూ 4 వేల కోట్లు మంజూరు చేస్తానన్నారు. మెయిన్ కెనాల్ మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరిగిందని రాజీవ్ కెనాల్ ద్వారా లంక సాగర్, వైరా చెరువుకు నీళ్లు తీసుకొచ్చమని దీనివల్ల లక్ష ఇరవై వేల వరకు సాగుకు నీరందిస్తున్నామన్నారు. నాలుగో పంపు హౌస్ పూర్తయితే అశ్వరావుపేట, దమ్మపేటకు నీళ్లు ఇవ్వచ్చు అన్నారు. సత్తుపల్లి వరకు నీళ్లు తీసుకురాగలిగితే వేంసూరు, సత్తుపల్లి కి లక్ష ఎకరాలకు నీళ్లు అందివ్వగలమన్నారు. సీతారామ కాలవ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అశ్వరావుపేట, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, రాగమయి దయానందులు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెదవాగు గోదాట్లో కలిసి ఏడాదిన్నర

**(మొదటి పేజీ తరువాయి..)**

నామరూపాల్లేకుండా వరదల్లో కొట్టుకు పోయింది. దీని బాగుచేత ఈరోజుకి జరగలేదు. ఇటు తెలంగాణా అటు ఆంధ్రా ఈ రెండు రాష్ట్రాలు.,ఎవరికివారు వంతులు వేసుకుంటూ కాలాన్ని సాగదీశారు. ఇకపై ఈ రిజర్వాయర్ తిరిగి రైతు చేతికి అందుతుందనే నమ్మకం పూర్తిగా పోయింది. నిలువునా నీటిపాలైపోతే అందుకు నీటిపారుదల శాఖ సంఘటన జరిగిన మొదటి పదిపది హేనురోజుల్లో నానా హంగామా చేసింది. ఇంకేముందీ.,ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామంటూ పదే పదే ప్రకటనలిస్తూ.,ప్రజల ఆలోచనల్ని తాత్కాలికంగా మళ్ళించేందుకు తంటాలు పడ్డారు. చివరికి అదేం లేదు. ఒకవేళ ఎవరినైనా బాధ్యుల్ని చేసి సస్పెండ్ చేస్తే మాత్రం ఆ అధికారులేంచేస్తారు. అసలు ముందునుంచే దీనిపట్ల నిర్లక్ష్యం వహించిన ఉన్నతస్థాయి అధికారులదే ఈ పాపమంతా. సరే దీన్నలా కాసేపు పక్కన పెడితే పెదవాగు సర్వనాశనమైన 2024 జూలై 18 నుంచి ఈరోజు దాకా రెండు తెలుగు రాష్ట్రాల నాయకులు, అధికారులు చెప్పిన మాటలు అన్నీ ఇన్నీకావు. వాటన్నింటినీ ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే ఈ జలనిధి దుస్థితి ఎంత దయనీయమో అర్ధమవుతుంది.

### ఎపి వాటా లేకున్నా ప్రాజెక్ట్ నిలబెడతామన్న ఇరిగేషన్

ప్రాజెక్ట్ తెగిపోయిన ఐదవ రోజు అంటే 23.07.2024 తేదీన సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్, జాతీయడ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి హైలెవెల్ డెలిగేట్ ప్రమీల ల బృందం మందలపల్లిలో ప్రత్యేక సమావేశం పెట్టి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వీరిని కలిసిన ప్రభాతవార్తతో ఇంజనీర్లు మాట్లాడుతూ.,ఆంధ్రా వాళ్ళు మరమ్మతులకోసం వారి వాటా ఇవ్వకున్నా తెలంగాణా నుంచే అవసరమైన సమస్త ఖర్చు పెట్టి పని పూర్తిచేస్తామన్నారు. అదేంటీ 85శాతం ఎపి ఇవ్వాలి కదా.,మరి అంత షేర్‌ని మనమెలా భరిస్తాం అంటూ ప్రభాతవార్త ఆనాడే ప్రశ్నించింది. పైగా ఈ ప్రాజెక్ట్‌కింద ఆంధ్రా వాళ్ళకి ఉన్న సాగు ప్రాంతమంతా 80శాతానికి పైగా పోలవరం ముంపులో కలుస్తున్నందున, ఈవంకతో అసలు ఆ రాష్ట్రం ఒక్కరూపాయి అయినా ఇస్తుందా అనే సంశయాన్నీ మేం వ్యక్తం చేయగా., ఈరోజున అదే నిజమైంది. ఒక్కపైసా ఎటునుంచీ రాలేదు. రింగ్‌బండ్ కోసం రూ.3కోట్ల చిల్లర వెచ్చించామని, దానికి ఇంతదాకా పాలనా అనుమతులే లేవని, ఇక బిల్లుల సంగతి సరేసరి అంటూ కాంగ్రెస్ లీడర్లు పెదవి విరుస్తున్నారు. ఎపి ఇవ్వాల్సిన 85శాతం వాటా ఇవ్వడానికి వాళ్ళు అసలు ముందుకే రావడంలేదు రారు కూడా. ఏడాది పాటు సాగిన తంతు ఈ విధంగా ఉంది. ఇందులో మన ఇంజనీర్ల చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. వీళ్ళు ఈరోజుకీ వాళ్ళ చేతుల్లో ఉన్నంతవరకూ శాయశక్తులా శ్రమిస్తునే ఉన్నారు. వీరి ఆశయం కార్యరూపందాల్చడానికి ఎన్నో సాంకేతిక అవరోధాలు.

### పాలకుల హడావిడే తప్ప పనులు శూన్యం

ప్రాజెక్ట్ నాశనమైనరోజు మొదలు నిన్న మొన్నటిదాకా రెండు రాష్ట్రాల పాలకులు అధికారులూ ఎన్ని ఫీట్లు చేశారో చెప్పడానికి వీల్లేదు. రోజుకో టీం ఇక్కడికి రావడం.,ఇంకేముందీ రెండు రాష్ట్రాలూ కలిసికట్టుగా జట్టుకట్టి మరీ ఎన్నికోట్లు ఖర్చయినా పునరుద్ధరించేందుకు సాగించిన ప్రయత్నాలు కొలిక్కొరాలేదు. చూసేవాళ్ళకైతే అమ్మో ఇంకేముంది పనులు చకచకా జరిగిపోతాయనే భ్రమకలిగింది. పైసా ప్రయోజనం లేదు. ఇప్పుడున్న మూడు గేట్ల స్థానే మరో రెండు పెంచి మొత్తం ఐదు గేట్లు చేసిపారేస్తామన్నారు. వరదల్లో ధ్వంసమైన కరకట్టని, కాలువల్నీ పూర్తిస్థాయిలో సరిచేస్తామన్నారు. ఇందుకోసం రూ.100 కోట్ల అంచనాల్ని తెలంగాణా సిద్ధంచేసిందామధ్యన. ఎపి ముఖ్యమంత్రిని కలిసి ఇందులో రూ.85కోట్లు వాళ్ళిచ్చేలా ఒప్పించేస్తామని డబ్బా కొట్టుకున్నారు. ఈమధ్యలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు జోక్యంతో ఈఏడాది మార్చిలో జాతీయ ఎస్‌టి కమీషన్ వచ్చి పరిస్థితిని సమీక్షించింది. బిజెపి ఆధ్వర్యంలోనిది కదా, రెండు రాష్ట్రాలనూ సమన్వయపరుస్తారనే ఆశ అందరిలో కలిగింది. ఆ మేరకు ప్రయత్నం కొంత సఫలమై.,ఎపి తెలంగాణాలు ఏప్రిల్లో హైద్రాబాద్‌లో కలిసి కూర్చున్నాయి. రూ.100 కోట్లయితే కుదరదు గానీ ఇంకో మాట చెప్పమన్నారు. ఈ ప్రతిపాదన మారిపోయింది. రూ.100 కోట్లతో బాగుచేతల్లా కేవలం గండి పూడ్చడానికే పరిమితమైంది. దీనికైతే కేవలం రూ.19.20 కోట్లు మాత్రమే సరిపోతుందని రెండు రాష్ట్రాల ప్రతినిధులూ వాంగ్మూలాలిచ్చారు. ఆ తర్వాత కథ మళ్లీ మొదటికొచ్చింది. ఎపి సర్కార్ పితలాటకం మొదలెట్టింది. ఇంజనీర్ఇన్ ఛీఫ్ వారి మెమో ఎ ం బ ం : డబ్ల్యుఆర్‌డి/35021/29/2017/ఐఎన్/ఇఎ/ తేది:08/5/2025 ద్వారా, ధవిళేశ్వరం సిఇ కి ఓ లేఖ పంపారు. “తెలంగాణా వారు పెదవాగు ప్రాజెక్ట్ గండి పూడ్చడానికి రూ.19.20 కోట్లు అంచనా అంటున్నారూ.,కేంద్ర జలవనరుల సంఘమేమో ఒకలక్షా నాల్గువేల క్యూసెక్కుల వరద వస్తుందని అంచనా వేశారన్నారూ., ఈ విషయాన్ని కొత్తగూడెం ఇరిగేషన్ వారే చెప్పారూ.,మరి అలాంటప్పుడు ఇప్పుడున్న మూడు గేట్లతో కేవలం గండి పూడిస్తే ప్రయోజనమేంటో పరిశీలించాలి” అంటూ మెలికేసిపారేశారు. పైగా ఎపి ఉన్నతాధికార్లు ఈ మెమోలో మరో అమాయకత్వాన్ని వెళ్ళబుచ్చారు. “ఈ 19.20 కోట్ల అంచనాలో ఎపి వాటా ఎంతో చెప్పలేదు” అంటూ సన్నాయినొక్కులు నొక్కారు. అదేంటీ స్టేట్‌బైఫెరికేషన్ ఏక్ట్‌లోనే పెదవాగు షేర్ 85:15 నిష్పత్తితో ఉంది కదా. తెలియక అంటారో లేక వేళాకోళమో తెలియని దుస్థితి. దీంతో ఈ గండి పూడ్చే కార్యక్రమం కూడా లేదు. రూ.100 కోట్లతో పునరుద్ధరణ సంగతి దేవుడికెరుక.,రూ.19 కోట్ల పనికి కూడా ఠికాణా లేదు. పోనీ ఎపి ఇవ్వకున్నా తెలంగాణా పెట్టుకుంటుందా అంటే అదీ లేదు. వాళ్ళిస్తేనే తప్ప, వీళ్ళు ముందుకు రారు. ఇలా వంకలు పెట్టుకుంటూ ఇద్దరూ ముసుగుతన్ని పడుకున్నారు. పోలవరం ముంపులో మాకేం పని అనే అధికారిక గొణుగుళ్ళూ బయటికొస్తున్నాయి. ఇలా జరుగుతుందని ఆనాడే ప్రభాతవార్త చెప్పింది. పొల్లుపోకుండా అదే జరిగింది. ఇక దీని భవిష్యత్తు ఎవరికీ అవసరం లేనట్లేఉంది. కేవలం మన తెలంగాణా భూభాగానికి సరిపడే బాగుచేసుకుని అతి తక్కువ ఖర్చుతో పబ్బం గడుపుకునేలా ఆలోచన చేద్దామంటూ రూ.3కోట్లతో రింగ్‌బండ్ అనే కంటితుడుపు చర్యకు బిల్లులు డ్రా అయినా సంపూర్ణ ఫలితం సాకారం కాలేదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. మరి దీని భవిష్యతేంటో.

## నేత్రపర్వంగా రామయ్య రాపత్తు ఉత్సవం

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో రాపత్తుకు ప్రత్యేక శోభ**

**దసరా మండపంలో భక్తి, భజనల నడుమ వైభవమైన వేడుక**

**ప్రముఖ వైద్య నిపుణుల సేవలతో మరింత ఆధ్యాత్మికత**

**వేదపండితుల దర్బారు సేవ.. చిన్నారుల నృత్యాలతో అందమైన రాత్రి**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి ప్రయోక్త అధ్యయనోత్సవాల శోభ ప్రస్తుతం భద్రాద్రిలో అమోఘంగా వర్ధిల్లుతోంది. ఆ వేడుకలలో భాగంగా నిర్వహించిన రామయ్య రాపత్తు ఉత్సవం శుక్రవారం దసరా మండపం వద్ద భక్తి, భవ్యతల సమ్మేళనంగా సాగింది. సాయంత్రపు సంధ్యవేళలో కోవెల నుంచి పల్లకీ ఊరేగింపుగా బయలుదేరిన భద్రాచల రామయ్యసీతమ్మ లక్ష్మణుల దర్శనం వందలాది మంది భక్తులకు నేత్రపర్వంగా నిలిచింది. “జై శ్రీరామ్.. జై జై శ్రీరామ్“ నినాదాలతో పరిసరాలు మారుమోగాయి. ఊరేగింపు దారంతా భక్తుల భజనలు, కోలాటాల సందడి, పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఆధ్యాత్మిక వేడుకను మరింత ప్రభావవంతం చేశాయి.

మండపానికి చేరుకున్న వెంటనే మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలు ప్రాంతమంతా ఆధ్యాత్మిక తరంగాలను విస్తరించాయి. వేద పెద్దలు దర్బారు సేవ నిర్వహించి స్వామివారికి విశేష మహిమాన్వి తతను అందించారు. ఈ ఘనోత్సవంలో ప్రముఖ వైద్య నిపుణులు, మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. ఎస్. ఎల్. కాంతారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా డా. బి. సుబ్బరాజు, డా. ఎస్.ఎన్.వి. రామారావు, డా. పి. రాజశేఖర్, డా. జి.వి.వి. సుదర్శనరావు, డా. జయభారతి, డా. ఏ. మోహన్రావు, డా. బి. సీతారామరాజు, డా. జి. రాజారెడ్డి, డా. పి. రమేష్ తదితరులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం మొత్తం ఆలయ కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు పర్యవేక్షణలో సజావుగా జరిగింది.

## సంపూర్ణ అభివృద్ధి పనులతోనే మధిర భవిష్యత్తు ఉజ్వలం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్త తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లో కి విస్తృత ప్రచారాన్ని కల్పించి చెప్పుకోలేకపోవడం ప్రధాన లోపంగా అభివర్ణించారు. వందల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్న, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ వీటిని ప్రజలకు వివరించలేకపోవడం అనే ప్రధాన లోపం జరుగుతున్నది అన్నారు. పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన చేయబోతున్న అంశాలను ప్రచారం చేస్తే కొత్త పార్టీలు పుట్టేవే కావని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు గోరంత చేసి కొండంత ప్రచారాన్ని చేసుకుంటున్నాయని మైక్ దొరికినప్పుడల్లా ఐదు లక్షల పని ని చెప్తున్నారని మనం వందల కోట్లతో చేస్తున్న పనులను చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. మధిర పట్టణంలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే పరిశుభ్రమైన పరిస్థితులతో పాటు కొత్త అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టడం ద్వారా పట్టణం కొత్త శోభ సంతరించుకుంటుందని తెలిపారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం ఇంటర్ డిగ్రీ హై స్కూల్ విద్యా సంస్థలకు సొంత భవన నిర్మాణాలు వ్యవసాయ పాలిటెక్నిక్ వ్యవసాయ డిగ్రీ కళాశాలను సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్గా ఐటిఐ ఏర్పాటు నూతనంగా బస్టాండ్, కోర్టు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నింటితో పాటు పట్టణ పేదలకు సొంతింటి కలను సహకారం చేసేదిగా జి ప్లస్ టు నిర్మాణాలను చేపట్టనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, పేదలకు సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తున్నామని, పట్టణ మహిళలకు వడ్డీ లేని రుణాన్ని అందించనున్నామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియచేయాలని కోరారు. వార్డుల వారీగా ఎంపిక చేసిన సభ్యులు ఒక్కొక్కరు రోజువారి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా సమన్వయంతో పనిచేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న ఎన్నికల్లో పొత్తులు ఇతర అంశాలు, వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అనేది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సర్వే బృందం నివేదిక ఆధారంగా నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తాను కూడా ప్రతి వార్డులో పర్యటిస్తానని మధిర భవిష్యత్తు కు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామన్న విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను గుర్తించి పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు. వార్డుల వారీగా ఐదుగురు సభ్యులను ఎంపిక చేసి నిర్వహించిన ఈ సమావేశానికి పార్టీ డివిజన్ ఇన్చార్జిలను పార్టీ ముఖ్య నాయకులు ఎవరిని ఆహ్వానించలేదు.

## ఏజెన్సీకి కార్పొరేట్ మెడికేర్..

**ఇల్లందు ప్రభాతవార్త జనవరి 9:**

మారుమూల ఏజెన్సీ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇల్లందు పట్టణంలో నూతనంగా నిర్మించిన ..‘ప్రియాంక మేటర్నిటీ హాస్పిటల్’..ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోరంకనకయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ “పేదల ఆరోగ్యం ముఖ్యం. ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు దగ్గర్లోనే లభించాలనే సంకల్పంతో వైద్యులు ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం” అన్నారు. ఏజెన్సీ ప్రాంత మహిళలు ప్రసూతి, అత్యవసర వైద్య సేవల కోసం దూర ప్రాంతాలు వెళ్లే పరిస్థితి ఇక లేకుండా ఈ ఆసుపత్రి ఉపశమనంగా నిలుస్తుందని చెప్పారు. వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ జి. శేఖర్ (ఎండి), డాక్టర్ జి. ప్రియాంక (ఎంఎస్–ఓబిజి) మాట్లాడుతూ !!తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స, 24 గంటల నిపుణుల సేవలను అందిస్తామని వెల్లడించారు. అందుబాటులోనున్న ప్రధాన వైద్య సేవలు:స్త్రీ–ప్రసూతి విభాగం: డెలివరీలు, గైనకాలజీ వ్యాధులకు ప్రత్యేక చికిజ్సనరల్ ఫిజీషియన్ సేవలు: షుగర్, బీపీ, థైరాయిడ్ తదితర సమస్యలకు పరిష్కారంఅత్యవసర సేవలు: గుండె సంబంధిత అత్యవసరాలు సహా, 24 గంటల అత్యవసర చికిప్సజెన్సీ ప్రాంతంలో ఇంతవరకు లేనంత నాణ్యమైన వైద్య సదుపాయం అందుబాటులోకి రావడం స్థానికుల్లో ఆనందం నింపింది. ఈ ఆసుపత్రి ప్రారంభంతో ఏజెన్సీ వైద్య సేవలకు నూతన శకం మొదలయ్యిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## గన్నవరంలో రేషన్ బియ్యం పట్టివేత

### ఆంధ్ర వ్యాపారి పై 6 ఏ కేసు నమోదు చేసిన అధికారులు

వైరా రూరల్ డిసెంబర్ 9 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆటోలో తరలిస్తున్న ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు గురువారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా



గంపలగూడెం మండలం నెమలి గ్రామానికి చెందిన బండి గోపి ఆటోలో బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు డీఎస్ఓ కే చందన్ కుమార్ కు అందిన పక్కా సమాచారంతో గన్నవరం గ్రామంలో డి ఎస్ ఓ ఆర్ ఐ లు అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న ఏపీ 27 టిఎక్స్ 1943ఆటోను పట్టుకొని 6 ఏ కేసును నమోదు చేశారు. 17 సంచుల్లో ఉన్న ఎనిమిది క్వింటాళ్ల బియ్యాన్ని వైరాలోని రేషన్ డీలర్ కు అప్పగించారు ఆటోను వైరా పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా డిఎస్ఓ కే చందన్ కుమార్ మాట్లాడుతూ అక్రమంగా రేషన్ బియ్యాన్ని రవాణా చేసే వారి సమాచారాన్ని తమకు స్పష్టం చేశారు సమాచారం ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు ఈ దాడుల్లో ఆర్ఐలు కిరణ్ నరేష్ పాల్గొన్నారు

## ప్రజా గొంతుక వార్త తెలుగు జాతీయ దినపత్రిక

### జర్నలిజంలో ప్రత్యేక స్థానం వార్త సొంతం

### అక్షరమే ఆయుధంగా ముందడుగు

### ప్రజా సమస్యలు, సామాజిక శ్రేయస్సు కోసమే నిరంతర కృషి

### వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తాసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, డాక్టర్ చందన, ఏపీవో శ్రీ రాణి

కామేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త):

వార్త తెలుగు జాతీయ దినపత్రిక సామాన్యుడి గొంతుక అని తాసిల్దార్ సిహెచ్.సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, డాక్టర్ నెల్లూరి చందన, ఏపీవో అద్దంకి శ్రీరాణి, మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయ్ భాస్కర్ అన్నారు.వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో రంగులు రంగులతో రూపొందించిన క్యాలెండర్ ను కామేపల్లి తాసిల్దార్ కార్యా లయంలో వార్త సీనియర్ జర్నలిస్ట్,ప్రము ఖ సామాజికవేత్త, జాతీయ ఉత్తమ అవా ర్డు గ్రహీత చిలుముల రమేష్ తో కలిసి శుక్రవారం లాంఛనంగా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతుందన్నా రు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి,సమాజ శ్రేయసే లక్ష్యంగా నిరంతరం కృ షి చేస్తున్నట్లు తెలిపారు.జర్నలిజంలో వార్త దినపత్రిక ది ప్రత్యేక స్థానం అన్నారు.ప్రత్యేక కథనాలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన పత్రిక వార్త అన్నారు. వార్త యాజమాన్యానికి,వార్త జర్నలిస్టుల కు ఈ సందర్భంగా వారు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు.పండుగ వాతావరణం లో జరిగిన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ దామాల వెంకటేశ్వర్లు,టి ఏ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి పి.వేదిత,జీపీవో లు,తాసిల్దార్ కార్యాల యం సిబ్బంది దోమకొండ ఉపేందర్, మాలపోలు రమేష్, మండల పరిషత్ సిబ్బంది అనిల్, పాఠకులు,చందాదారు లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

### టెట్ నుండి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

### సిపిఎస్ ను రద్దు చేయాలి

### యుటిఎఫ్ కామేపల్లి మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు

కామేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త):

సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రభు త్వం టెట్ నుండి మినహాయింపు ఇవ్వా లని యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు డిమాండ్ చేశా రు.కామేపల్లి మండలంలో శుక్రవారం



ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎంఈఓ జి. వెంకట్,యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు,ఉపాధ్యాయు లు విరివిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎస్ ను విధానం రద్దు చేయాలని,ఎన్ ఈ పి 2020 ని రద్దు చేయాలనే డిమాండ్ తో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమి టీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఆల్ జాక్టో) ఆధ్వర్యంలో నిర్ణయించిన పిలుపుమేరకు అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై ఉపాధ్యాయులు నిరస న వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఐక్య పోరా టాల ద్వారా విజయం సాధిస్తామన్నారు. శనివారం దేశ ప్రధాని,రాష్ట్రపతి లకు మెమోరాండం మెయిల్ ద్వారా పంపించ డం జరుగుతుందన్నారు.ఫిబ్రవరి 5న చలో పార్లమెంట్ కార్యక్రమం ను ఉపా ధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు,వెంక ట్ రెడ్డి,జైభా తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు యూనిఫాం పంపిణీ

### పంపిణీ చేసిన సిడిపిఓ దయామణి

### సాంప్రదాయబద్ధంగా అక్షర అభ్యాసం, శ్రీమంతాలు ఐదేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

### ఐసిడిఎస్ సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### సిడిపిఓ దయామణి పిలుపు

కామేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త):

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన యూనిఫాం ను కామేపల్లి ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నారపరాజు దయామణి,సర్కిల్ సూపర్వైజర్ పారుప ల్లి లక్ష్మి,స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్ శుక్రవారం పంపిణీ చేశారు. పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని, గర్భిణీలకు శ్రీమంతా లను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.అనంతరం సిడిపిఓ దయామణి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించా లని,లబ్ధిదారులు ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీలు తీసుకోవ లసిన జాగ్రత్తలు,పిల్లల బరువులు,వారి పోషణ ,బాల్యవివాహాలు,పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.లైంగిక వేధిం పులపై తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.సర్పంచ్ అజ్మీర బుల్లి మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రముకు అవసర మైన సౌకర్యాలు కల్పిస్తామ న్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రమునకు తల్లులు కూర్చో వడానికి సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేస్తా నని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎంలు వెంకటరమణ, ఉష,అంగన్వాడీ టీచర్ లు వై.జ్ఞానమ్మ, పి.ఉపేంద్రమ్మ,డి. వసంత, ఎస్.సత్యవతి,నిర్మల,ఆశలు తల్లులు పాల్గొన్నారు.






## జిన్నింగు మిల్లులో అగ్ని ప్రమాదం

### సుమారు30 క్వింటాళ్ల పత్తి దగ్ధం!

### సకాలంలో ఫైర్ సిబ్బంది కృషితప్పిన భారీ నష్టం

కారేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల లక్ష్మి ప్రియ కోటక్ జిన్నింగు మిల్లులో అగ్నిప్రమాదం శుక్రవారం జరిగింది. కాలిపోయిన పత్తి పూర్తిగా రైతుల వద్ద నుంచి



కొనుగోలు చేసి జిన్నింగు చేస్తున్న క్రమంలో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తుంది ఈ ఘటనలో సుమారు30 క్వింటాళ్ల పత్తి కాలిపోయినట్టు తెలుస్తుంది. జిన్నింగ్ మిల్లు యందు కన్వర్ బెల్ట్ లింక్ క్లీనర్ వద్ద మధ్యాహ్నం సమయంలో ఒకటిన్నర ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. పనిచేస్తున్న సిబ్బంది అప్రమత్తం కావడంతో పాటు అగ్నిమాపక



సిబ్బందికి సమాచారం తెలియజేయడంతో సిబ్బంది ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ఆర్పి వేశారు దీంతో జిన్నింగ్ మిల్లు నందు భారీ అగ్ని ప్రమాదాన్ని నివారించగలిగారు. మిషనరీ పక్కనే లక్షల రూపాయలు విలువచేసే పత్తి బెల్లు ఉన్నాయి ఈ ప్రమాదానికి సంబంధించి సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ గురురాజు కులకర్ని మాట్లాడుతూ లింకు క్లీనర్ వద్ద ప్రాథమికంగా ప్రమాదం జరిగినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఐదు క్వింటాలకు పైగా పత్తి కాలినట్లుగా గుర్తించామని తెలిపారు. జిన్నింగ్ ముఖ్య యజమాని రాహుల్ మాట్లాడుతూ మిషనరీ కి పెద్దగా నష్టం జరగలేదని సకాలంలో స్పందించడంతో భారీ నష్టం జరగకుండా నివారించగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి నరేష్ కుమార్ అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఆఫీసర్ ఏం రామారావు భూక్య నరేన్ తదితరులు పాల్గొన్నారు

## దొంగతనం కేసు లో ముగ్గురు నిందితుల అరెస్టు

కారేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త

మండలంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు శుక్రవారం కారేపల్లి ఎస్ఐ బైరు గోపి తెలిపారు. చీమలపాడు గ్రామంలో గత డిసెంబర్ 31వ తేదీ రాత్రి జరిగిన దొంగతనం కేసును కారేపల్లి పోలీసులు విజయవంతంగా ఛేదించారు.ఈ కేసులో భాగంగా ఈరోజు కారేపల్లి పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.నిందితుల వద్ద నుంచి రూ.40,000 నగదు సుమారు రూ.10,000 విలువైన మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితులైన చీమలపాడు కు చెందినబానోత్ రాంబాబు బానోత్ నరేష్ భూక్య వేణు కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## పెనుబల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న 7 మంది అరెస్ట్

కొత్తగూడెం,క్రైమ్ ,(ప్రభాతవార్త,జనవరి 9:

పెనుబల్లి గ్రామం తెల్లవారు బ్రిడ్జి వద్ద చెట్ల పొదలలో పేకాట ఆడుతున్న 7 మందిని ఎస్సై కిషోర్ అరెస్ట్ చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై కిషోర్ బృందంతో వెళ్లి పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. వారిలో 3 మంది పారిపోగా, 7 మంది అరెస్టయ్యారు.వారి వద్ద నుండి 28,720 నగదు, 6 సెల్ ఫోన్లు, రెండు ఆటోలు, ఒక మోటార్ సైకిల్, పేక ముక్కలను స్వాధీనపరచుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రతాప్ తెలిపారు.

# మీరు ఊరెళితే మాకు సమాచారం ఇవ్వండి

## - చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు

## - భద్రాచలం సిఐ నాగరాజు



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వెళ్లే మండల వాసులకు భద్రాచలం సిఐ నాగరాజు పలు సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటికి వెళ్లేవారు వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని, బ్యాంక్ లాకర్ లో పెట్టుకోవాలన్నారు. మీ ఇంట్లో మీ కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని పేర్కొన్నారు. మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా మీ స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సీఐ నాగరాజు కోరారు. సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

### - చైనా మాంజా నిషేధం

చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు 1 చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగరాజు హెచ్చరించారు. రోడ్డుపై వాహనదారులకు చైనా మాంజా తగిలి గొంతులు కోసుకుపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ దారాన్ని ఉపయోగించి పతంగులు ఎగరవేయాలని సూచించారు.

# రాహుల్ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**చర్ల ప్రభాతవార్త:** చర్ల మండల కేంద్రం లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, పండుగ విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే రాహుల్ విద్యాలయం మహిళా ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అదే విధంగా మహిళా ఉపాధ్యాయులు అందరూ సంక్రాంతి సంప్రదాయ వంటకాలు అయిన అరిసెలు, చక్కర పొంగలి ఎంతో ఉత్సాహంగా పాఠశాల ప్రాంగణంలో తయారుచేసి సంబరాలు జరుపుకున్నారు.. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ముందస్తుగా వేడుకలు నిర్వహించడం జరిగింది... ఈ వేడుకలలో ఉత్సాహం గా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ డి. ఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ, పాఠశాల ఈడి టివిపిసి శాస్త్రి కొసరాజు హరి చరణ్ ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు, ఏం వి ఎల్ నరసింహ రావులు అభినందించారు...

## సర్పంచ్లకు సిడిపిఓ సిబ్బంది సన్మానం..



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్లను, ఎన్నికల ముందు వరకు కూడా సర్పంచ్ గా సేవలందించిన మాజీ సర్పంచ్ లను శుక్రవారం సన్మానించారు. ఈ తరుణంలో దుమ్ముగూడెం ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో పెద్ద నల్లబల్లి అంగన్వాడి సెంటర్ 2 నందు సర్పంచ్ సమ్మక్క, మాజీ సర్పంచ్ మట్ట శివాజీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, పర్ణశాల సెక్టార్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

### - రక్తదానంలో పాల్గొన్న సీఆర్పీఎఫ్ జవాన్లు





**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ క్యాంపులో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 100 మంది సిఆర్పిఎఫ్ జవానులు రక్తదానం చేసి రక్తదాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. కమల రాజశేఖర్ మాట్లాడుతూ... మావోయిస్టులతో పోరాడటమే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేయడంలోనూ ముందుంటామని సిఆర్పిఎఫ్ జవాన్లు నిరూపించారని కొనియాడారు. ఒక్కరు చేసే రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని తద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చు అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమలా రాజశేఖర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు వై.సూర్యనారాయణ, చల్లగుల్ల నాగేశ్వరరావు, గోళ్ల భూపతి రావు, జిందా తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మకు మొక్కుబడి చెల్లించిన అద్దంకి రాము



**సారపాక, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో సుందరయ్య నగర్ లో వెలసిన కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో సర్పంచ్ అభ్యర్థిగా కిషోర్ శివరాం నాయక్ గెలుపుకై తనవంతు ప్రచారం చేసి సర్పంచ్ గా గెలిచినందుకుగాను ఆలయం వద్ద అద్దంకి రాము శుక్రవారం మొక్కుబడి చెల్లించుకున్నారు. .సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి 3013 ఓట్ల మెజారిటీతో గెలుపొందినందుకు, యువ సర్పంచ్ మీద ఉన్న అభిమానం తో కట్ట మైసమ్మకు ఆ రోజున మొక్కిన మొక్కుబడిని ఆ అమ్మవారికి చెల్లించుకొని సుమారు అమ్మవారి దేవాలయం వద్ద 800 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపసర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు హాజరయ్యారు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు సుందరయ్య నగర్ కాలనీ గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 14వ వార్డులో ఘనంగా ముగ్గుల పోటీలు

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని 14వ వార్డులో గల అశోక్ నగర్ కొత్త కాలనీ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు 14వ వార్డు సభ్యుడు ఇలమల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగవల్లులతో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సుమారు 65 ముగ్గులను వేయగా చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ దొర, పట్టణ ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, లయన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షులు డా. కమల రాజశేఖర్, క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్, సురక్ష ఆసుపత్రి వైద్యులు డా. సూరపనేని శ్రీకాంతిలు హాజరై విజేతలను ఎంపిక చేశారు. ఆకర్షణీయంగా సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటి చెప్పి తమ ముగ్గుల్లో ప్రతిబింబించిన వారిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుగోజు నర్సింహాచారి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఘనంగా సంక్రాంతి సంబరాలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి యదుసింహారాజు, భద్రాచలం జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ రాజశ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, కార్యదర్శి పొడిలా పుల్లయ్య ,సహ కార్యదర్శి ఒరుగంటి సురేష్ కుమార్ ,కోడుమూరి లక్ష్మి, సునీత, గుంటుపల్లి స్వప్న , కళ్యాణి, ప్రధానా చార్యులు రెడ్డి నాగమల్లేశ్వరి, ఆచార్యబృందం, కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శతవసంతాల సభకు రంగం సిద్ధం

**- ఎస్ఆర్అండ్బి-జీఎస్ఆర్ మైదానాన్ని పరిశీలించిన సిపిఐ నేతలు**

**- 18న జరగనున్న మహాసభకు భారీ ఏర్పాట్లు**



**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల ముగింపు సందర్భంగా ఈనెల 18న జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లను సిపిఐ నేతలు శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్ఆర్అండ్బి-జీఎస్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న సభా వేదిక, కళాకారుల వేదిక, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను సమగ్రంగా పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు అందించారు. సభకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా భారీ కేడ్లతో రాకపోకల నిబంధనలను అమలు చేయనున్నట్టు నేతలు తెలిపారు. మైదానం మొత్తం సందర్శించిన అనంతరం వాలంటీర్లకు విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించారు. సభా స్థల పరిశీలనలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, బిజి క్లెమెంట్, మేకల శ్రీనివాసరావు, పోటు పూర్ణ, చింతల రమేష్, నంబూరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# శత వసంత ముగింపు సభ విజయానికి విస్తృత ప్రచారానికి సిపిఐ పిలుపు

**- జనవరి 10 - 17 వరకు సిపిఐ కార్యాచరణ షెడ్యూల్ ప్రకటించిన హేమంతరావు**

**- 12న ట్రాక్టర్ ర్యాలీ, పతంగులు - బెలూన్ల కార్యక్రమాలు, కవి సమ్మేళనం**

**- 13న జిల్లావ్యాప్తంగా ఇంటింటా సిపిఐ జెండాల ఆవిష్కరణ**

**- 14న గ్రామాలలో ముగ్గుల పోటీలు - మహిళా, యువజన సంఘాల భాగస్వామ్యం**

**- లక్షల మందికి సిద్ధమవుతున్న ఎస్ఈడి స్క్రీన్లు, ఫోటో ఎగ్జిబిషన్, జనసేవా దళ్ కవాతు**

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతోత్సవాల ముగింపు సభ విజయవంతం కావాలంటే ప్రతి కార్యకర్త, ప్రజాస్వామిక అభిమాని భుజం పై భుజం వేసి నిలవాలని పార్టీ నాయకుడు హేమంతరావు పిలుపునిచ్చారు. జనవరి 10 నుంచి 17 వరకు జరగనున్న విస్తృత ప్రచార కార్యాచరణ షెడ్యూల్‌ను ఆయన ప్రకటించారు.

**- 12న ట్రాక్టర్ ర్యాలీ-పతంగులు, బెలూన్లతో ప్రత్యేక శోభ**

జనవరి 12న అఖిల జిల్లా స్థాయిలో ట్రాక్టర్ ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. పతంగులు, బెలూన్లతో జరిగే ప్రజా అవగాహన కార్యక్రమాలు, కవి సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రజల్లో శతాబ్ద సందేశాన్ని చొప్పించే ప్రయత్నమిదని ఆయన అన్నారు.

**- 13న ఇంటింటా ఎర్రజెండాల జాతర**

జిల్లావ్యాప్తంగా జనవరి 13న ప్రతి ఇంటిపైనా సిపిఐ జెండా ఎగురవేసే కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రజా సమస్యలపై పార్టీ కట్టుబాటును ప్రతిబింబించే ప్రజాస్పందన కార్యక్రమమిదని నేతలు తెలిపారు.

**- 14న పల్లెల్లో ముగ్గుల పండుగ - మహిళలే ముందంజ**

మకర సంక్రాంతి సందడి నడుమ జనవరి 14న గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాల సక్రియ భాగస్వామ్యంతో ఈ వేడుకలు సామూహిక ఉత్సాహాన్ని రగిలించనున్నాయి.

**- శతాబ్ద సందేశం కోసం భారీ ఎస్ఈడి స్క్రీన్లు సిద్ధం**

ముగింపు సభలో లక్షల మందికి సందేశం చేరేలా భారీ ఎస్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. శత వసంత చరిత్ర, పోరాట గాథలను చిత్రరూపంలో అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

**- జనసేవా దళ్ కవాతుతో మహాసభకు ముహూర్తం**

ముగింపు సభ రోజున భారీ స్థాయిలో జనసేవా దళ్ కవాతు నిర్వహించనున్నారు. ఫోటో ఎగ్జిబిషన్, ప్రజా చైతన్య కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు సభకు మరింత విశిష్టతను తీసుకురానున్నాయి. శతాబ్ది వేడుకల మహోత్సవం వైపు ప్రజానీకం ఎదురుచూస్తోంది.




# బెటాలియన్‌లో ముగిసిన క్రీడా పోటీలు...

**- హాజరైన మంత్రి సీతక్క ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి జనవరి 9 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండలం బి గంగారం 15 వగిరిజన బెటాలియంలో గత మూడు రోజులుగా నుండిజరుగుతున్న క్రీడాల పోటీలు శుక్రవారం తో ముగిసాయి. బెటాలియన్ పోలీస్ సిబ్బంది దాదాపు 200 మంది ఈ క్రీడా పోటీల్లో పాల్గొనగా తొలి రోజున ఈ పోటీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ పోటీలు మూడు రోజులపాటు గంగారం పోలీస్ బెటాలియన్ ఆవరణలో తగ్గాఫ్ వార్, 100, 200,400,600,800, మీటర్ల రన్నింగ్ పోటీలు దిగ్విజయంగా జరగగా ఈ క్రీడలు వీక్షి ంచటానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంకు ముందు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందులకు గౌరవ వందనం స్వీకరించారు. నిత్యంవిధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఈ క్రీడా పోటీలు వల్ల ఎంతో మానసిక ఉల్లాసం దేహదారు డ్యాంతో పాటు సంతోష్ దాయకంగా ఉంటుందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గిరిజన బెటాలియన్లో మూడు రోజులు పాటు నిర్వహించిన క్రీడా పోటీలు ముగింపు రోజైన శుక్రవారం ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై బెటాలియన్ లో పోలీసులకు క్రీడ లు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అని మంత్రి అన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఉంటూ ప్రజల కోసం



సేవలందిస్తున్న పోలీసులు క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి పోలీస్ కమాండెంట్ పెదబాబు, ఇతర అధికారులు సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు. మంత్రి సీతక్క మేడారం నుంచి రోడ్డు మార్గంగా వచ్చిన ఆమెకు మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, కాంగ్రెస్ శ్రేణులతో ఎదురుగా వెళ్లి స్వాగతం పలికారు. బెటాలియన్ పోటీలు ముగింపు రోజైనా గంగారంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క , ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, హాజరు కాగా స్థానిక సర్పంచి, సత్తుపల్లి కల్లూరు ,ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ ల నుస్టేజి పైకి పిలవకుండాఉన్నందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొంది. ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ లేకపోవడం పట్ల అధికార పార్టీ నాయకు లు చర్చించుకోవడం విశేషం.



# నేడు నీటి సరఫరా బంద్

**ఖమ్మం జనవరి 9, ప్రభాతవార్త:**

జీళ్లచెరువు నుండి వచ్చే మిషన్ భగీరథ , ఆర్ డబ్ల్యూ ఎస్ గ్రిడ్ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజ్ ఏర్పడిన కారణంగా, సంబంధిత శాఖ వారు మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతోంది. ఈ పనుల కారణంగా నేడు శనివారం నీటి సరఫరా నిలిపివేయబడుతుందనీ అధికారులు తెలిపారు. నీటి సరఫరా నిలిచే ప్రాంతాలు:3 టౌన్ పరిధిలోనిశ్రీనివాస నగర్‌టీచర్స్ కాలనీప్రకాశ్ నగర్‌గాంధీ చౌక్‌మోతీ నగర్‌రంగనాయకుల గుట్టయా బజార్‌రామన్న పేదానవాయి గూడెంఖానాపురం బల్లేపల్లి బాలపేపాండురంగపురం జె. నగర్ కాలనీవైఎస్సార్ కాలనీవెలుగుమర్లోటరీ నగర్‌టేకులపల్లికెసి ఆర్ టవర్ డబల్ బెడ్ రూమ్ కాలనీ,ఆర్‌కే నగర్‌గొల్ల గూడెంఎస్‌బీఐటీ ప్రాంతంన్యూ కలెక్టరేట్ ప్రాంతంప్రజలు ఈ విషయాన్ని గమనించి, అవసరమైన మేరకు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకోవాలని, అలాగే నగరపాలక సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు .

# జనవరి 30లోపు ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 09, ప్రభాతవార్త :**

ఖమ్మం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల పాటు ఉచిత శిక్షణ అందించే ఫౌండేషనల్ కోర్సు ప్రవేశ పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి భోజన వసతితో కూడిన 5 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన 100 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు, మైనారిటీ లకు కలిపి 15 శాతం, ఓవరాల్ మహిళలకు 33.3 శాతం, దివ్యాంగులకు ఐదు శాతం చొప్పున రిజర్వేషన్ పాటించడం జరుగుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ వెబ్ సైట్ లో జనవరి 30 లోపు దరఖాస్తులు సమర్పించాలని, ఫిబ్రవరి 8న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 9866726277, 7981988667 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రైమరీ స్కూల్ టీచర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**




ఏహెచ్ఎస్ ఆర్లగూడెం నందు 9 డిసెంబర్ 2026 మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ( ఏఐ జాక్టో) పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఏ. హెచ్. ఎస్ ఆర్లగూడెం అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా టి .పి .టి .ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి .రాజు మరియు ఏ .టి .ఏ జిల్లా ఉపాధ్యక్షులు టి .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2012 కు ముందు నియమించబడిన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సి .పి .ఎస్ ను రద్దుచేసి ఓ. పి. ఎస్ ను అనగా జి.పి.ఎఫ్ ను కొనసాగించాలని, నీప్ 2020 ను రద్దుచేసి మారుతున్న సమాజానికి టెక్నాలజీకి అనుగుణంగా సిలబస్ రూపొందించి అమలు చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. 2026డిసెంబర్ 9,10 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రతి పాఠశాలలో నిరసన ప్రదర్శన చేయాలని ఫిబ్రవరి 5వ తారీఖు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి టీచర్ కూడా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం .సోమశేఖర్, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు, ఏటిఏ జిల్లా ఉపాధ్యక్షులు తోలెం .వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మిక తనిఖీ

కొత్తగూడెం,ప్రభాతవార్త, జనవరి 9 :





జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఈరోజు జిల్లా కేంద్రంలోని కారుకొండ రామవరం మరియు యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెంను సందర్శించారు.ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ రాథోడ్, ప్రజలతో ఆయా గ్రామాలలో వారి ఇంటి చుట్టూపరిసరాలను శుభ్రంగా ఉంచేటట్లు వారికి అవగాహన కల్పించాలని సూచించారు.యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెం కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే గదిని పరిశీలించి, మందులను సరైన ఉష్ణోగ్రత ను మెయింటెన్ చేయాలని, మరియు ఒకసారి ఓపెన్ చేసిన వయల్ మీద తేదీ సమయం తప్పకుండా రాసి కంటైనర్లు నిల్వ చేయాలని సూచించారు.రికార్డులను సక్రమంగా రాసి భద్రంగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మోహన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్**

కొత్తగూడెం, ప్రభాతవార్త, జనవరి 9:




జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయ మీటింగ్ హాల్ నందు లూయిస్ బ్రెయిలీ 217 వ జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్ మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారినీ జే.ఎం.స్వర్ణలతా లెనిన పాల్గొన్నారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతోత్సవాన్ని ప్రారంభించారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ బ్రెయిలీ కనిపెట్టిన చుక్కల లిపి ద్వారా అందుల జీవితాలలో వెలుగులు నింపారని, ఈ లిపి ద్వారా అందులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అదిరోహించారని లూయిస్ త్యాగాన్ని కీర్తించారు.డి ఎం హెచ్ ఓ అధికారి తుకారం రాథోడ్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, బ్రెయిలీ లిపి కనుగొనడం ద్వారా ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపారని కీర్తించారు.అంధులైన ఉద్యోగస్తులకు, అందుల కొరకు వివిధ రంగాల్లో సేవ చేస్తున్న వారికి సన్మానించి గోడ గడియారాలు బహుకరించారు.ఈ జయంతోత్సవాలకు బ్లైండ్ అసోసియేషన్ సభ్యులు ఎం.నరేందర్, రాజ్ కిరణ్, రమణయ్య,ఉపేంద్రమ్మ, అనుష,కిరణ్,వరప్రసాద్, నాగేశ్వరరావు,నరేష్,ప్రవీణ్ మరియు డిహెచ్ఈడబ్ల్యు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 9:





మండల పరిధిలోని అనంతారం, జూలూరుపాడు పలు పాఠశాలలతో పాటు వినోబానగర్ గ్రామంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహభరిత వాతావరణంలో శుక్రవారం జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాల సందర్భంగా పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉపాధ్యాయులతో పాటు బాలికలు కూడా పాల్గొని రంగురంగుల ముగ్గులను పోటీపడి వేశారు. అనంతారం పాఠశాలలో జరిగిన పోటీల్లో మొదటి బహుమతి జోగా మోక్షి త, రెండవ బహుమతి పూనెం తేజస్విని, మూడవ బహుమతి ఇరపా శ్రీరవళి, కన్సోలేషన్ బహుమతులను గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజి, శంకర్, భవాని, వెంకటనరసమ్మ, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ కలిసి ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేయడం, భోగిమంటలు వేసి సంతోషంగా ముందస్తు సంక్రాంతి వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఉమ, శాంతకుమారి, వెంకటేశ్వర్లు, రామనాథం, ఉమామహేశ్వరి, వల్లభాయ్ పటేల్, బోడా కృష్ణ, సునీత, లలిత, ప్రసాద్, శకుంతల, ఉపేంద్రమ్మ పాల్గొన్నారు. వినోబానగర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ గంగావత్ నవీన్, ఉప సర్పంచ్ పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముందుస్తు సంక్రాంతి పండుగ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన భోగి మంటలు, ముగ్గుల పోటీలకు గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ముగ్గుల పోటీల్లో మహిళలు తీర్చిదిద్దిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి చౌడం నరసింహారావు, రెండవ బహుమతి సాయిని శ్రీనివాసరావు, మూడవ బహుమతి గుండెపిన్ని కృష్ణారావు, నాలుగవ బహుమతి సిరికొండ పెద్ద నరసింహారావు, ఐదవ బహుమతి సిరికొండ తిరుమలరావు దాతల చేతుల మీదుగా అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు లక్ష్మీ మ్రప్రసన్న జ్ఞాపకార్థం ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండలరావు, నాగేశ్వరరావు, బాలాజీ, అజిత స్కూల్ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శించిన ఎంఈఓ ఆనంద్ కుమార్



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 09,ప్రభాతవార్త:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ శుక్రవారం సందర్శించారు. విద్యాలయ ఆవరణంలోని పరిశుభ్రతను,డిజిటల్ తరగతి గదులను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాల పట్టికతో పాటు ఉపాధ్యాయనిల నమోదు పుస్తకాలను తనిఖీ చేశారు. ఖాన్ డిజిటల్ బోధనా వివరాలను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శారద నుఅడిగి తెలుసుకున్నారు.




# కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వేలో 1,708 మంది

కొత్తగూడెం, ప్రభాతవార్త, జనవరి 9:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే గత నెల 18 నుంచి 31 వరకు జరిగింది. ఈ సర్వేలో 1,708 మంది కుష్ఠు అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు పరీక్షించి నిర్ధారణ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా, తుకారం రాథోడ్ తెలిపారు. ఇప్పటివరకు 1,013 మందిని పరీక్షించి 22 మందిని కుష్టు వ్యాది గ్రస్తులుగా నిర్ధారించి మందులు అందించడం జరిగింది. కొమరారం, గుండాల, రొంపేడు, చంద్రుగొండ, ఏర్ర గుంట ఆరోగ్య కేంద్రాల పరిదిలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి., మిగిలిన అనుమానిత వ్యక్తులను త్వరలో నిర్ధారించి మందులు అందజేస్తామని తెలిపారు. వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చుని, అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అనుమానాలు, అపోహలు, కలంకాలు ఉన్నాయని, వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మరియు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో టీజీ టెట్ - 2026 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ..

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, ప్రభాతవార్త ,జనవరి 9:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజీ టెట్ - 2026 పరీక్షల సెషన్। అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ లో శాంతియుతంగా మరియు సజావుగా నిర్వహించబడ్డాయి.ఈ కేంద్రంలో మొత్తం 100 మంది అభ్యర్థులకు పరీక్ష రాయడానికి అవకాశం కల్పించగా, 78 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 22 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, “పరీక్షలు సక్రమంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రారంభమై, విజయవంతంగా కొనసాగాయి“ అని తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థుల సౌకర్యాల కోసం తగిన అన్ని ఏర్పాట్లు చేపట్టబడ్డాయని చెప్పారు.పరీక్ష నిర్వహణలో సిబ్బంది, అధికారులు మరియు పాఠశాల సిబ్బంది సమన్వయంగా పని చేశారని, తద్వారా అభ్యర్థులు ప్రశాంతంగా, విధానాలను పాటిస్తూ పరీక్షలలో పాల్గొనగలిగారని తెలిపారు.

# విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక..

కొత్తగూడెం,ప్రభాతవార్త, జనవరి 9:

నేడు ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. హేమచంద్రబాబు ఏడీఈ/ఓపీ, కొత్తగూడెం.. సరఫరా నిలిపివేయబడు ప్రాంతాలు: 1. గొల్లగూడెం 2. బస్ స్టాండ్ 3. బెర్లిపేట్ 4. బర్మా క్యాంప్ 5. విద్య నగర్ 6. రాంనగర్ 7. ఎన్కే నగర్ 8. రామాంజనేయ కాలనీ 9. వేంకటేశ్వర కాలనీ 10. గాంధీ కాలనీ 11. వికలాంగుల కాలనీ 12. ఎక్స్- సర్వీస్‌మెన్ కాలనీ 13. శేషగిరి నగర్ 14. రామవరం 15. గారిమెల్లపాడు 16. ఏపీహెచ్ బస్తి 17. ఫ్యూన్ బస్తి వినియోగదారులు సహకరించగలరు.

# బాలల బంగారు భవిష్యత్తుకై సురక్షిత గ్రామాలు నిర్మిద్దాం

**- భరోసా ఎస్సై షాహినా**





**బోనకల్, ప్రభాతవార్త :**

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సురక్షిత గ్రామాలను నిర్మించడం సాధ్యమేనని భరోసా కేంద్రం ఎస్సై షాహినా పిలుపునిచ్చారు స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ భరోసా షీ టీంవారి ఆధ్వర్యంలో స్థానిక బోనకల్ ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం ఏర్పాటుచేసినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి ఉమెన్ సేఫ్టీ వింగ్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం తో కలిసి 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు .మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారాపోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సహకారంతో అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుసురక్షిత గ్రామ కార్యక్రమంలో రక్షక్ నోడల్ టీచర్ గ్రామ మిత్ర మరియు కమ్యూనిటీ లీడర్ అనే నాలుగు పాత్రలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని వారి ద్వారా గ్రామంలో ఎవరూ కూడా అక్రమ రవాణాకు బాల్యవివాహాలకు బాలలపై లైంగిక హింసకు బాల కార్మికులుగా మారకుండా ఉండేందుకు నిరంతరం నిఘా వ్యవస్థల పని చేస్తారని తెలిపారు బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు . అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు మండల విద్యాశాఖ అధికారి పుల్లారావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనం ఎక్కడ ఉన్నాము అనేది ఆలోచించుకోవాలని చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలని హితవు పలికారు. ప్రేమ ఆకర్షణ వ్యామోహం ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు నిరంతరం తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో మన లక్ష్యాలకు సహకరించే మంచి మిత్రులతో మాత్రమే మాట్లాడాలని ఎవరు ఎన్ని చెప్పినా పట్టించుకోకుండా గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం , చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను మంచి స్పర్శ జడు స్పర్శ, సురక్షి త వలస తదితర అంశాలపై వివరంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత , భరోసా కేంద్రం కృష్ణవేణి, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి శోభారాణి, ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# భరత్ విద్యాసంస్థల క్యాలెండర్ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

**మధిర జనవరి 9 ప్రభాతవార్త :**



మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం మధిరలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలం వెంకట రెడ్డి, ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు ఇతర సిబ్బందికి, విద్యార్థులకు. నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ముదిగొండలో ఐదు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు రికవరీ

**ముదిగొండ ప్రభాతవార్త :** ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు వివిధ పనుల నిమిత్తం ప్రయాణిస్తూ పోగొట్టుకున్న సెల్‌ఫోన్లపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు ముదిగొండ సీఐ మురళి ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.సీఐఈఆర్ (దిని।ళి) పోర్టల్‌ను వినియోగించి సాంకేతిక పరిజ్ఞానంతో చర్యలు తీసుకున్న పోలీసులు మొత్తం ఐదు సెల్‌ఫోన్లను విజయవంతంగా రికవరీ చేశారు. రికవరీ చేసిన ఫోన్లను సంబంధిత బాధితులకు ఎస్సైలు హరిత, కృష్ణ ప్రసాద్, ఏఎస్ఐ గురునాథం స్వయంగా అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సీఐఈఆర్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా ఫోన్లు తిరిగి లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. పోలీసుల తక్షణ చర్యలపై బాధితులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.



# కుక్కల బెడద నివారణకు చర్యలు..

**- కుక్కల బెడద నుంచి నివారణ చర్యలు చేపట్టిన సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ..**

**- అభినందనలు తెలిపిన గ్రామస్తులు**

**బోనకల్,ప్రభాతవార్త :**

కుక్కలను చంపకుండా వాటిని నివారించేందుకు బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ గురువారం కుక్కల బెడద పై నియంత్రణ చర్యలు చేపట్టారు. గ్రామంలో ప్రజలకు, చదువుకునే పిల్లలకు కుక్కల బెడద నుండి ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకంగా కుక్కలను పట్టే స్పెషలిస్టులను పిలిపించి గ్రామంలోని కుక్కలను పట్టించి జనసంచారం లేని సురక్షి త అడవి ప్రాంతంలో విడిచి పెడుతున్నారు. ఖర్చు ఎక్కువైనా కుక్కల నివారణకు చర్యలు చేపడుతున్న సర్పంచ్, ఉప సర్పంచ్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ముందుగా గ్రామంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలనే ఉద్దేశంతోనే కుక్కలను పట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని గ్రామ ప్రజల నుండి తమ దృష్టికి ఫిర్యాదులు అందాయని, అందుకే ప్రజల శ్రేయస్సు కొరకు త్వరితగతిన కుక్కల బెడద నుంచి నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ముందు ముందు గ్రామంలో కోతులు, కుక్కల బెడద లేకుండా మరింత నివారణ చర్యలు చేపడతామని, దీనికి గ్రామ ప్రజలు కూడా గ్రామపంచాయతీ వారికి సహకరించాలని, గ్రామ ప్రజలు సహకారం ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి పదంలో ముందుకు నడిపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపడతామని వారు కోరారు.



# 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి: జాక్టో



**బోనకల్, ప్రభాతవార్త :** 2010 కంటే ముందునియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని కోరుతూ ఈరోజు బోనకల్ మండల జాక్టో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు . ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆర్టీఈ చట్టం 2009లోని క్లాజ్23(1) ని సవరించి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని , ఎన్ సి టిఇ నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ సమస్య వలన రాష్ట్రంలోని 45 వేలమంది ఉపాధ్యాయులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కల్పించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు చిన రంగారావు, సీనియర్ నాయకులు కె. లక్ష్మణరావు,యన్ నాగ మహేష్, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, నరేంద్ర సింహ, మండల ఉపాధ్యక్షురాలు కే సౌభాగ్య లక్ష్మి, బానోతు. రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పివి అప్పారావు, సురేష్, మురళీకృష్ణ, జి .శ్రీనివాసరావు ,తిరుపతిరావు, శశికళ, కే సురేష్ ,సత్యానందం హరికృష్ణ సానం ప్రసాద్, సరస్వతి, ప్రశాంతి, సిహెచ్ విజయలక్ష్మి, ముంతాజ్ ఖాతుమ్, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ శత వసంతాల సభకు తరలిరండి

**– మండల కార్యదర్శి యంగల**

**బోనకల్, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ కలకోట శాఖ ఆధ్వర్యంలో శతవసంతాల ఉత్సవ ముగింపు సభకు తరలిరావాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అణగారిన ప్రజల కోసం, కార్మికుల కోసం నిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. భవిష్యత్ కొత్త తరం నాయకులతో కలిసి పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఊరూ వాడ కదలి సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభకు రావాలని కోరారు. ఈ సభకు 40 దేశాల పైగా ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, జనార్ధన్, ప్రమీల, ఏసురత్నం, యంగల వెంకటమ్మ, యంగల కృష్ణవేణి, బరుగుల అచ్చయ్య, మాతంగి సామ్రాజ్యం, ఏసురత్నం, భవననిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్ల టెట్, సిపిఎస్‌ను రద్దు చేయాలి

**- ఎన్.ఈ.పి 2020ను రద్దు చేయాలి**

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**



**టేకులపల్లి జనవరి 9 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ను రద్దు చేయాలని,సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,న్యూ ఎడ్యుకేషన్ పాలసీ2020 ను రద్దు చేయాలని,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని నినదీస్తూ నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ! గత 30 సంవత్సరాలుగా సర్వీసు చేసిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్లను పరిష్కరించకపోతే ఫిబ్రవరి 5న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండలం ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య, మండల కార్యదర్శి జి.నందా,ప్రధానోపాధ్యాయులు డి.జగన్,ఉపాధ్యాయులు టి.రామారావు బి.వాల్యా నాయక్,బుగ్గ వెంకటేశ్వర్లు, ఏ.కిషన్,బి.కస్నా నాయక్, ఎం.శ్రీనివాసరావు, డి.వీరన్న, కె.ఎర్రయ్య, టి.బిక్షమయ్య ఎం.రాంబాబు, బి.వీరన్న, కె.రమేష్, బి.శ్రీవాణి,జి.బిచ్యా, గోపాలీలలు, జానయ్య పాల్గొన్నారు

## వికసిత్ భారత్ రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (విబీ-జీ రామ్ జీ) 2025

**- గ్రామీణ ఉపాధి విప్లవం**

**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త, జనవరి 9:**



లక్ష్మీదేవిపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (విబీ-జీ రామ్ జీ) 2025 చట్టాన్ని ప్రశంసించారు. ఈ చట్టం గ్రామీణ ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచింది. నిరుద్యోగ భత్యాన్ని బలోపేతం చేసి, వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం అందించే నిబంధన చేర్చారు. గ్రామ పంచాయతీలు, గ్రామ సభలు తమ అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, కనీసం 50 శాతం పనులను నేరుగా అమలు చేస్తాయి. ప్రధాన పనులు: నీటి సంరక్షణ, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, విపత్తు నిర్వహణ. చెరువులు, చెక్ డ్యాములు, రోడ్లు, ఆసుపత్రులు, అంగన్వాడీలు, ఇతర అవసరమైన నిర్మాణాలు చేర్చబడ్డాయి. వ్యవసాయ సీజన్ లో 60 రోజుల ఉపాధి హామీని విరామం ప్రకటించి, రైతులకు ఉపశమనం కల్పించారు.ప్రతిపక్షాల వైఖరిబైరెడ్డి గారు ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, ఈ బిల్లును కేవలం పేరు మార్చడమేనని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వాస్తవాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా రూపొందించబడ్డాయని నొక్కి చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.. భూక్య రవి నాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోతు గాంధీ బూర్గంపాడు మండల అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్, జల్లారపు శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి గుంపుల మహేష్, ఇతరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకుల ఐపీఓ వ్యతిరేకంగా ఏఐఆర్ఆర్బీఈఏ నిరసన

**- భద్రాద్రి రీజియన్**

**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, జనవరి 9:**




కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను ఐపీఓ ద్వారా మార్కెట్లో అమ్మకానికి పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ, ఏఐఆర్ఆర్బీఈఏ సూచన మేరకు భద్రాద్రి కొత్తగూడెం రీజినల్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం మెమొరాండం ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి కట్ల కోటయ్య ద్వారా రీజినల్ మేనేజర్ నాగరాజు అందించారు. కొత్తగూడెం, ఇతర లోకల్ ఆఫీసుల నుండి వచ్చిన మేనేజర్లు, ఉద్యోగులు, టీజీబీఈయు అండ్ టీజీబీఓఏ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని,"గ్రామీణ బ్యాంకుల మనుగడ కోసం" అంటూ నినాదాలు చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఏఐఆర్ఆర్ బీఈఏ సూచనతో ప్రారంభమైన ఈ నిరసన, కేంద్ర ప్రభుత్వం యొక్క ఐపీఓ విధానానికి వ్యతిరేకంగా ఉంది. కొత్తగూడెం రీజినల్ ఆఫీసు ముందు జరిగిన ఈ కార్యక్రమంలో టీజీబీఈయు అండ్ టీజీబీఓఏ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## నర్సాపురం, సూరారం జీపీల్లో నర్సరీ పనులకు ప్రారంభోత్సవం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 9:**



మండల పరిధిలోని పడమట నర్సాపురం, సూరారం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కల పెంప కోసం ప్రత్యేకంగా నర్సరీలను ఏర్పాటు చేసి శుక్రవారం పనులను ప్రారంభించారు. పడమట నర్సాపురం గ్రామ పంచాయతీలో నర్సరీ బ్యాగ్ ఫీల్లింగ్ పనులను సర్పంచ్ సంఘం లక్ష్మీకుమారి, ఉప సర్పంచ్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హారిక, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, లేళ్ళ అప్పిరెడ్డి, వెలగా తిరుపతిరావు, తెల్లబోయిన మల్లికార్జునరావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, బూరం రమేష్, పోతిని సత్యం, సంఘం చిన్న రాజు, వార్డు సభ్యులు సంఘం సుహాసిని, పాపిని నాగమణి, కిన్నెర మమత తదితరులు పాల్గొన్నారు. సూరారం గ్రామపంచాయతీలో సర్పంచ్ చింత జగన్నాథం నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆదూరి హరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**టేకులపల్లి జనవరి 9 ప్రభాతవార్త :** శాంతినగర్ జిపిఎస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు చిన్నారులు ఎంతో చక్కగా ముగ్గులు వేసి సంబరంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ, రమేష్ ఉపాధ్యాయురాలు ఉమాబాయి అంగన్వాడి టీచర్ కమల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

**- కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు**

**రూ.7,65,000 మేరకు లబ్ధి..**

**కొత్తగూడెం, ప్రభాతవార్త, జనవరి 9:**



ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ(టౌన్), జనవరి 09(ప్రభాతవార్త):**

పాల్వంచ మండలం పరిధిలోని గల (పెద్దమ్మగుడి)లో అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు ఈ పూజా కార్యక్రమాలు చేపట్టారు. మేళతాళాల నడుమ దేవస్థాన అర్చకులు ముందుగా జన్మస్థలం వద్ద అమ్మవారికి పంచామృతాలు,పసుపు,కుంకుమ, గాజులు సమర్పించి హారతి ఇచ్చారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి పంచహారతులు,నివేదన, నీరాజన,మంత్రపుష్పం తదితర ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవస్థానంలో ఈ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, పాలక మండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.



## నేటి నుంచి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్

**ఖమ్మం కల్చరల్ జనవరి 9 ప్రభాతవార్త:**

ఖమ్మం పిస్తా హౌస్ లో శని, ఆది, సోమవారాల్లో మూడు రోజులపాటు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో వాటర్ కలర్ పెయింటింగ్స్, ఆయిల్ ఆన్ కాన్వాస్ పెయింటింగ్, ఎంబోసిడ్ వర్క్, ఎకరాలికాన్ కాన్వాస్ పెయింటింగ్స్, తంజోర్ పెయింటింగ్స్, త్రెడ్ బ్యాంగిల్స్, ఆర్టిస్టిక్ కేక్స్, క్రాఫ్ట్స్, పెయింటింగ్స్ ఆన్ కాన్వాస్ హ్యాండ్ బ్యాగ్స్ తదితరాంశాలలో ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు . ఈ ఎగ్జిబిషన్లో డి హ్యారీ, పి రామకృష్ణ, ఈ సంతోష్, ప్రేమ్ కిషోర్, జె .సంతోష్, శశాంక్, హబీబ్, యువ్రజ్ సింగ్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ జి లతాశ్రీ, స్వాతి, ఏ ప్రియ, ఎన్ .రమాదేవి, లావణ్య, శ్రీలక్ష్మి ్మ, శ్రీనిల, లహరి, ప్రియాంక తదితరులు వేసిన పెయింటింగ్స్ ప్రదర్శనలో ఉంటాయి. నూతనంగా డ్రాయింగ్, పెయింటింగ్స్ నేర్చుకునే వారికి ఈ ఎగ్జిబిషన్ దిశా నిర్దేశం చేస్తుందని ప్రముఖ డ్రాయింగ్ టీచర్ సంతోష్ తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్ నిర్వహిస్తారని, తొలి రోజు శనివారం సాయంత్రం ఐదున్నరకు ప్రముఖ సైక్రియాటిస్ట్, ఐయంఏ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కంభంపాటి నారాయణరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ప్రారంభిస్తారని నిర్వాకులు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 9, ప్రభాతవార్త:**






స్థానిక మమత హాస్పిటల్ రోడ్డు లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య , సాయి గీతిక విచ్చేశారు. సంక్రాంతి పండుగ కేవలం ఆచారం మాత్రమే కాదు, అది మన సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలు, ప్రకృతితో మమేకమైన జీవనశైలిని చాటిచెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపల్ టి. ఎల్. యన్. శర్మ , డి. జీ. ఎం. చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె.వి. ఆర్ , హరినాద్ రెడ్డి, ఏం. ఎస్.ఎన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలి

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య విజ్ఞప్తి

**ఖమ్మం జనవరి 9, ప్రభాతవార్త :**



దివ్యాంగులకు భవనం ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు భవనం కావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గతంలో కోరటం జరిగిందని, అందుకు వారు సానుకూలంగా స్పందించి 1000 గజాల స్థలం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని జిల్లా దివ్యంగుల సంక్షేమ అధికారిని విజేత అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించిన సందర్భంగాను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణా రాష్ట్ర దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకొని అండగా ఉండాలని ఉప్పలయ్య విజ్ఞప్తి చేశారు.

## "మై డియర్ ఫ్రెండ్" పుస్తకావిష్కరణ

**ఖమ్మం కల్చరల్ జనవరి 9 ప్రభాతవార్త:**




ఖమ్మం నగరంలోని మోమినాన్ స్కూల్లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు బాలసాహితీవేత్త సయ్యద్ షఫీ విద్యార్థులచే స్నేహితుని గురించి ఆత్మకథ ప్రక్రియలో" మై డియర్ ఫ్రెండ్ " పుస్తకాన్ని వ్రాయించి కాళోజీ అవార్డు గ్రహీత ఆర్. సీతారాం చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. సీతారాం మాట్లాడుతూ" ప్రతి విద్యార్థి చదవటం రాయటం అలవాటుగా మార్చుకొని ఉత్తమ గుణాలతో ఎదగాలి. అందుకు ఇలాంటి రచనలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారుప్రతి టీచర్ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని నిరంతరం శ్రమిస్తున్నారనీ తెలిపారు. విద్యార్థులు కూడా సంసిద్ధులై ఉంటే ఇలాంటి ఆవిష్కరణలు మరెన్నో ఆవిష్కృతం అవుతాయి ." అన్నారు. పదిమంది విద్యార్థులు స్నేహితుల గురించి రచనలు చేయడం జరిగింది విశిష్ట అతిథిగా పాల్గొన్న ఖమ్మం అర్బన్ మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ,ఆత్మీయ అతిథి ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి , సీఎం ఓ ప్రవీణ్ కుమార్,ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం .జానకి అధ్యక్షత వహించగా, రిటైర్డ్ ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీతారాం ను ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## అభ్యుదయ గేయాల సందడి.. 12న అరుణ కేతనం ఆవిష్కరణ

**- శతవసంతాల స్ఫూర్తి.. కవితా సంచిక రూపంలో**

**- అశోక్ తేజ, కూనంనేని ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా**

**- వందమంది కవుల కలం.. "అరుణ కేతనం"**

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :**




భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా అభ్యుదయ సాహిత్యవేత్తల సృజనను ఒక్కచోట చేర్చిన ప్రత్యేక కవితాసంచిక "నూరేళ్ల అరుణ కేతనం" ఈనెల 12న ఘనంగా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కమిటీ బాధ్యులు లెనిన్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. అరుణ కేతనం ఆవిష్కరణకు ప్రముఖ సినీ-అభ్యుదయ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. జిల్లాలోని యువ-అభ్యుదయ, ప్రజాహిత కవుల రచనలు ఆహ్వానించగా వందమంది కవుల కవితలు పరిశీలన అనంతరం ముద్రించామని లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మం డిపిఆర్సి భవనంలో కవిసమ్మేళనం, అనంతరం కవితా సంచిక ఆవిష్కరణ జరుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవచేతన విజ్ఞాన సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, కవులు మువ్వా శ్రీనివాసరావు, రౌతు రవి, కొంపల్లి రామయ్య, రవి మారుత్, ప్రసేన్, సీతారామ్, ఐ.వి. రమణారావు తదితరులు పాల్గొననున్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.




## త్రివేణిలో సంక్రాంతి సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 9, ప్రభాతవార్త:**




ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీవిద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగాపాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సకాలంలో బ్రెయిన్ సర్జరీ

### - ప్రాణాపాయం నుంచి రోగిని కాపాడిన యశోద హాస్పిటల్ వైద్యులు

**ఖమ్మం జనవరి 9, ప్రభాతవార్త:**




ప్రాణాపాయమైన బ్రెయిన్ అన్యూరిజంతో బాధపడుతున్న రోగికి సకాలంలో శస్త్ర చికిత్స చేసి ప్రాణాలను కాపాడినట్లు యశోదా వైద్యులు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ మలక్పేట్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరి శెట్టి భరత్ కుమార్, డాక్టర్ హరి కిశోర్ కన్సల్టెంట్ న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, యశోదా హాస్పిటల్, డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ.. 46 సంవత్సరాల వయసు కలిగిన మహిళలకుఅకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి, మెదడులో దాగి ఉన్న ప్రాణాపాయకరమైన బ్రెయిన్ అన్యూరిజం , మెదడులోని రక్తనాళం బలహీనమై బెలూన్లా ఉబ్బి, ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉన్న స్థితి లో బ్రెయిన్ అన్యూరిజం పగిలినప్పుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుందని,ఇది క్షణాల్లోనే స్ట్రోక్, శాశ్వత నర సంబంధిత లోపాలు, కోమా లేదా మరణానికి దారితీయ వచ్చు అనే అటువంటి పరిస్థితిలో తమ ఆస్పత్రులని సంప్రదించి సఫలంలో చికిత్స అందించడం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం లేకుండా మెదడు స్కాన్లు చేయడం, ఖచ్చితమైన నిర్ధారణకు రావడం, వెంటనే సరైన శస్త్రచికిత్స చేయడం అత్యంత కీలకం అన్నారు. ఇటువంటి అత్యవసర పరిస్థితిలో యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్పేట్లోని న్యూరో సర్జరీ వైద్య బృందం సకాలంలో స్పందించి కీలక నిర్ణయాలు తీసుకోవడం వల్ల రోగి ప్రాణాపాయం నుంచి బయటపడటం సంతోషదాయకం అన్నారు. రోగికి చేసిన శాస్త్ర చికిత్స ద్వారా ఇప్పుడు ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

# అన్నింటా అగ్రగామి వార్త దినపత్రిక

**- తహశీల్దార్ ఎ.మణిధర్**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 09:**

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం అశ్వాపురం మండల తహశీల్దార్ ఎ మణిధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రిక ప్రజలకు, అధికారులకు మధ్య ఒక వారధి అని, నిత్యం సంచలనాత్మక కథనాలతో, నేటి సమాజంలో నిక్షిప్తమైన, నిగూఢమైన సమాచారాన్ని ప్రజల వద్ద నుండి సేకరించి వారిని అధికారులకు చేరవేయటంలో, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయటంలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగవంతంగా ఆదికారులకు చేరవేయటంలో అగ్రగామి అని అన్నారు. అందరి మన్ననలు అందుకుంటున్న వార్త దినపత్రిక మరింత



ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కనకలక్ష్మి, జిపివో లక్ష్మణ్, చిరంజీవి, భూ భారతి ఆపరేటర్ అను, ప్రెస్ మిత్రులు వెలమ రాజేందర్, ములకలపల్లి గోపినాథ్, లెనిన్ విజయ్ కుమార్, యానాల మల్లారెడ్డి, అర్జున్, నగేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

**- అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారుల నైపుణ్యం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 09:**

మండల పరిధిలోని ఇ బయ్యారంలో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ ఎస్ జి ఎఫ్ అండర్ 17 జాతీయ స్థాయి బాలుర కబడ్డీ పోటీలు జిల్లాకే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతిష్టాత్మక క్రీడా పోటీలను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానాన్ని పరిశీలించిన మంత్రి, కబడ్డీ మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షి ంచారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని సూచించారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సహనం వంటి గుణాలు క్రీడలతోనే అలవడతాయని, భవిష్యత్‌లో జీవిత విజయానికి బాటలు వేస్తాయని అయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగేలా మౌలిక వసతులు ప్రభుత్వం తరుపున కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇ బయ్యారం లాంటి గ్రామీణ ప్రాంతంలో జాతీయ స్థాయి పోటీలు జరగడం స్థానిక యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. పోటీలు నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన మోరి టేక్ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు కంది విశ్వభారత్ కు, అదేవిధంగా కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ క్రీడలు యువత తప్పుదారి వేళ్ళకుండా ఉంచి ఆరోగ్యకరమైన జీవనశైలికి అలవాటు చేస్తాయని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో సైతం



క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు తమ ప్రతిభను మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు విచ్చేసిన క్రీడాకారులను అభినందిస్తూ, ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో రాష్ట్రస్థాయి పోటీలే కాకుండా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించుకోవడం తనకు గౌరవంగా ఉందని తెలిపారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వ ప్రతినిధులంతా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, పోటీలు సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి ్మలు మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన వసతి సౌకర్యాలను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కల్పిస్తున్నామని తెలిపారు. ఇ బయ్యారంలో జరుగుతున్న ఎస్జీఎఫ్ అండర్-17 జాతీయ బాలుర కబడ్డీ పోటీలు విజయవంతంగా కొనసాగుతుండగా, ప్రజాప్రతినిధుల, అతిథులు క్రీడాకారులతో కలిసి కబడ్డి ఆడటంతో క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ కరగూడెం మండల అధ్యక్షులు హుస్సేన్, మణుగూరు మండల అధ్యక్షులు గోపి, ఎస్జిఎఫ్ అధ్యక్షులు నరేష్, మోరిటేక్ ఫౌండేషన్ నిర్వాహకులు కంది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వభారత్ రెడ్డి, కంది సుబ్బారెడ్డి, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సిఐ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ కోసం ప్రభుత్వం, ఐఎన్‌టీయూసీ కలిసి పనిచేస్తాయి

- సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తా
- హక్కుల కోసం పోరాటం ఆగదు
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09:**

సింగరేణి కార్మికుల హక్కులు, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం, ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ కలిసి పనిచేస్తాయని, కార్మికులకు ఏ అన్యాయం జరిగినా తాను అండగా నిలుస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకే ఓసి-2 నందు నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో మాట్లాడారు. మణుగూరు ఏరియా సింగరేణి గనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితిని గమనించి, గత అసెంబ్లీ సమావేశాల్లోనే సంబంధిత శాఖ మంత్రికి, అధికారులకు ఈ సమస్యను గట్టిగా తన గళం వినిపించినట్లు తెలిపారు. సింగరేణి గనులు మూతపడకుండా తగిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం స్థాయిలో చర్చలు జరిగాయని, కార్మికుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని వివరించారని అన్నారు. సుమారు వెయ్యి మంది కాంట్రాక్ట్ కార్మికులు, 1500 మంది ఓబీ వర్కర్లు ఈ సింగరేణి పైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఈ గని మూతపడితే మణుగూరు ప్రాంతమే తీవ్ర



సంక్షోభంలో పడుతుందని హెచ్చరించి నట్లు, ముందస్తు ఆలోచనతో, దూరదృష్టితో సింగరేణి గని జీవిత కాలాన్ని పొడిగించేందుకు అహర్నిశలు పోరాడుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం ఆగదని అన్నారు. అనంతరం అయన కార్మికులతో కలిసి సింగరేణి క్యాంటీన్‌లో అల్పాహారం చేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు త్యాగరాజన్, మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, దొడ్డ వెంకటప్పయ్య , పాలమూరు రాజు, జీవి, బ్రాంచ్ కార్యదర్శి అబ్దుల్ రావూఫ్ , జీవరత్నం , రామారావు, అశోక్, అభిలాష్, సంతోష్ చరణ్, రామకృష్ణ, ఇతిహాస్ పాషా, బుర్ర వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# సంక్రాంతి ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09:**



మణుగూరు మండల కేంద్రంలోని పూజారి నగర్ లో శుక్రవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు తో పాటు కౌన్సిలేషన్ ప్రైజ్ లను అందుకున్న విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకీ నవీన్, కూచి పూడి బాబు, పాల్వంచ రాములు, దొబ్బల వెంకటప్పయ్య, గంటా రమేష్ బాబు, కుడితి పూడి కోటేశ్వరరావు, కుడితి పూడి వెంకటేశ్వరరావు, గాండ్ల సురేష్, రహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 09:**



మణుగూరులో శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంఓ డాక్టర్ గౌరీ ప్రసాద్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ గంజికుంట్ల సంజీవరావు ఎల్ డీసీ ఉపదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎన్ఎఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రైతులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 09:** అశ్వారావుపేట లో వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ సేద్యం కొరకై జరిగిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రారంభోత్సవానికి అశ్వాపురం నుండి రైతులు హాజరయ్యారు. హాజరైన వారిలో తుమ్మలచెరువు క్లస్టర్ ఏఈఓ సౌమ్య, రైతులు షేక్ అంకుశ్ అలీ, బొర్రా శ్రీను బాబు, సున్నం తిరుపతి, పీచోడు పవన్, పెద్దొజుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి

**- ఇల్లందులో "ప్రియాంక మేటర్నిటీ" హాస్పిటల్ ప్రారంభం**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిసి ఉద్ఘాటన**

ఇల్లందు, జనవరి 9 ప్రభాతవార్త:





మారుమూల ఏజెన్సీ ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు. శుక్రవారం ఇల్లందు పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ప్రియాంక మేటర్నిటీ వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే కోరంకనకయ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం హర్షనీయమని అన్నారు. "పేదల ఆరోగ్యం ముఖ్యం. నిరుపేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో వైద్యులు ఈ ఆసుపత్రిని నెలకొల్పడం అభినందనీయం" అని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంత మహిళలు ప్రసూతి, అత్యవసర వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ ఆసుపత్రి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ప్రధాన సేవలువైద్యశాల నిర్వాహకులు డాక్టర్ జి. శేఖర్ (ఎండి), డాక్టర్ జి. ప్రియాంక (ఎంఎస్, ఓబిజి) మాట్లాడుతూ, నిపుణులైన వైద్యులతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స అందిస్తామని స్పష్టం చేశారు. స్త్రీ ప్రసూతి వైద్యం: డెలివరీ, గైనకాలజీ సమస్యలకు ప్రత్యేక చికిత్స జనరల్ ఫిజీషియన్: షుగర్ (డయాబెటిస్), బీపీ, థైరాయిడ్ సమస్యల పరిష్కారం అత్యవసర సేవలు: గుండె సంబంధిత మరియు ఇతర అత్యవసర వైద్య సేవలు ఏజెన్సీ ప్రజల అవసరాలకు అనుగుణంగా నిరంతరం సేవలు అందుబాటులో ఉంటాయని వైద్యులు తెలిపారు. ఈ కొత్త ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలకు కొత్త ఊపిరి పోస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఇల్లందు జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి**

ఇల్లందు, జనవరి 9, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టుల ఆదేశాల మేరకు శుక్రవారం కొత్త బస్టాండ్ ఏరియాలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఫోర్ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, ముఖ్యంగా స్కూల్ పిల్లలకు తీసుకువెళ్లే ఆటో డ్రైవర్లు పరిమితిని మించి పిల్లలను తీసుకువెళ్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, పిల్లలను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు పరిమితికి లోబడే పిల్లలను తప్పనిసరిగా షిఫ్ట్ ప్రకారంగా పిల్లలను సురక్షి తంగా వారి ఇంటికి చేర్చాలని కోరారు. పాదాచారులు విధిగా జీబ్రా క్రాసింగ్ ద్వారానే రోడ్డు దాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు జడ్జి ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ తాటిపాముల సురేష్, పోలీస్, కోర్టు సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మార్గదర్శినిలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**- సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి**

**- ఆకట్టుకున్న రంగవల్లులు, కైట్స్ ఫెస్టివల్**



ఇల్లందు అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త:



ఇల్లందులో సంక్రాంతి శోభ ముందస్తుగానే వచ్చేసింది.. పాఠశాలలకు సెలవులు కావడంతో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు రంగవల్లు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణలో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ రంగవల్లులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కైట్స్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో ముగ్గుల పోటీ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు పండుగల యొక్క విశిష్టతలను తెలుసుకునేలా పాఠశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ తెలిపారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు సిసిఎస్ ఇవ్వాలి

**- ఎన్ఈపి2 020ను రద్దు చేయాలి**

ఇల్లందు అర్బన్, జనవరి 09, ప్రభాతవార్త:

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి. టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ భాగ్య రావు . ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్. పిలుపులో భాగంగా యుపిఎస్సి టిపిటిఎఫ్ పిలుపుమేరకు శుక్రవారం తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ యుపిఎస్ సత్యనారాయణపురం పాఠశాల యందు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు నిర్వహించే ఉపాధ్యాయ అర్హతను రద్దు చేయాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ను రద్దు చేయాలని టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని నినాదిస్తూ నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ భాగ్య రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సర్వీస్ చేసిన ఉపాధ్యాయులకు ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ రాసి రెండు సంవత్సరాల్లో కావాలని లేనియెడల ఉద్యోగం నుండి తొలగిస్తామని చెప్పడం సరైనది కాదని ఉద్యోగ నియామక నోటిఫికేషన్లలో పేర్కొన్న విద్యార్హతలను ప్రకారమే ఉద్యోగాలు పొందినప్పటికీ ఇప్పుడు కొత్తగాటెట్ పరీక్ష రాయాలని లేని ఎడల ఉద్యోగం నుండి తొలగిస్తామని చెప్పడం సరైనది కాదని ఇటువంటి నిర్ణయాలను వెంటనే విరమించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య వెంకట్రావ్ ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు మండల ఉపాధ్యక్షులు ఖాయం లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మున్నూరు కాపు సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లందు, జనవరి 9, ప్రభాతవార్త:



ఇల్లందు మున్నూరు కాపు సంఘ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు పింగళి నరేష్ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో కుల పెద్దల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పింగళి నరేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరూ ఐక్యతగా ఉండాలని కోరారు. మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, కోశాధికారి ఆకుల చందర్ రావు, సింగరేణి సర్వే ఆఫీసర్ రామ్మూర్తి, సింగరేణి యంవిటిసి మేనేజర్ పగడాల మహేష్, కులస్తులు కొక్కు నాగేశ్వరరావు, కటకం పద్మావతి, దంతాల ఆనంద్, పగడాల చందు, పోతునూరి మాధవ్, పెద్దినేని హరినాథ్ బాబు, రావుల రమేష్, ఆముదాల సతీష్, బంగారు కోట సాంబయ్య, రాఘవరపు రాకేష్, పెద్ది సుధాకర్, కొక్కు సరిత, కొక్కు సత్యనారాయణ, కొక్కు వెంకన్న, పోశం శంకర్, పలువురు మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జీవో 252ను సవరించాలి

**- మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే వినతిపత్రం**

ఇల్లందు, జనవరి 9, ప్రభాతవార్త :

జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులుటీయూడబ్ల్యూజేరాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఇల్లందులో పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జర్నలిస్టులు ఈ డిమాండ్ చేశారు. గతంలో అమలులో ఉన్న జీవో 239 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యాయని, కానీ కొత్త జీవో 252 ద్వారా దాదాపు 10 వేల కార్డులు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడిందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జీవోలో డెస్క్ జర్నలిస్టులు, బ్యూరో జర్నలిస్టులకు వేర్వేరు కార్డుల విధానం తీసుకురావడం జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు సృష్టిస్తోందని, ఇది కనీస హక్కులను దెబ్బతీస్తోందని వారు ఆరోపించారు. ఇలాంటి విధానం కొనసాగితే జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం ఇది సరిచేయాలని కోరారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని సభలో చర్చించి, ప్రభుత్వానికి తగిన సూచనలు చేసి జీవో సవరణలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని మంత్రిని, ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్, బత్తుల రాధాకృష్ణ, తాడురి శేఖర్, నందు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రిగా మాట ఇస్తున్నా సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తాం

## గత ప్రభుత్వంలో నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం
## రైతు మేళాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
## ఎన్‌టిఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు
## గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయడమే నా చిరకాల కల
## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:*

రాష్ట్ర మంత్రిగా మాట ఇస్తున్న సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో జరిగిన రైతు మేళ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున: ప్రారంభం సేంద్రీయ వ్యవసాయ పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ కళాశాలలో బాలికల వసతి గృహాన్ని, బీటీ రోడ్డు పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన రైతు మేళా సభలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ మంత్రిగా మాట ఇస్తున్న సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో అవినీతి అసమర్థత వల్ల సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణం చేయలేదని, నిబంధనలకు విరుద్ధంగా బ్యారేజ్‌లో నీళ్లు నిలువ చేయడంత కాళేశ్వరం కూలిందని అన్నారు. గత ప్రభుత్వంలో నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మాణం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరాక సీతారామ ప్రాజెక్టుకు 67 టిఎంసిలు గోదావరి జలాలు కేటాయింపు సాధించామని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ పథకం సేంద్రియ వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రభుత్వం కార్యచరణలతో ఉన్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి రైసులు రైతులు దశాబ్దాల సాగునీటి కల సహకారం చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**గోదావరి జలాలతో సశ్యశ్యామలం చేయడమే నా చిరకాల కల:** మంత్రి తుమ్మల సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమే తన రాజకీయ జీవిత కోరిక అని అన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు జరిగిందని వ్యవసాయ విద్యలో ఉత్తమ కళాశాలగా నిలవాలని ఆయన ఆకాంక్షంచారు. గత ప్రభుత్వంలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డిపిఆర్ లో లేదు అని ఈ ప్రభుత్వంలో ఆ కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ఆయిల్ ఫామ్ లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క, మిరియం సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయన్నారు. దేశానికి ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్రభాగాన ఉండాలన్నారు. రాష్టంలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా తుమ్మల పేర్కొన్నారు.

సంక్రాంతి పండుగ రోజు వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తారని తెలిపారు. 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగ వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష ్యంగా ఉందని తెలిపారు. పామాయిల్ సాగుతో రైతులకు మహార్దశ పట్టనుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులతో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్టంలోనే తొలి వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట అని ఎంతో ఘనత ఉన్న ఈ కళాశాలలో నూతన జాతీయ విద్యా విధానం అనుగుణంగా విద్యార్థులను మరిన్ని సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, పలు సమస్యలను ఆయన మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లస్త్ర వెంకటరావు, ఆయిల్‌ఫెడ్ ౘెర్మన్ జంగా రాఘవరెడ్డి, హార్టికల్చర్ ౘడెరెక్టర్ ఎండి యాస్మిన్ భాష, జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, వ్యవసాయ ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్, కళాశాల డీన్ హేమంత్ కుమార్, రైతు నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సుంకపల్లి వీరభద్రరావు, జూపల్లి రమేష్ పాల్గొన్నారు.










# కామేపల్లిలో క్రీడాజ్యోతి భారీ ర్యాలీ

## పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే సీఎం కప్ లక్ష్యం
## తాసిల్దార్ సుధాకర్,ఎంపీడీవో రవీందర్, ఎస్సై పి.శ్రీకాంత్

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారుల ను తయారు చేయడమే లక్ష ్యంగా,రాబో యే రోజుల్లో ఒలింపిక్ స్థాయి క్రీడాకారుల ను తయారు చేయాలనే ఉద్దేశంతో సీఎం కప్ 202526 క్రీడా పోటీలలో భాగంగా మండల కేంద్రమైన కామేపల్లిలో శుక్రవా రం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహించారు.క్రీడా జ్యోతి ర్యాలీ ని రాష్ట్ర క్రీడా శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో నిర్వహించారు.విద్యార్థులు,క్రీడాకారులు, మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు పోలీస్ శాఖ,ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు,తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఎస్సై పి.శ్రీకాంత్, ఎంఈఓ జి.వెంకట్, సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, పీఈటీలు,పీడీలు,,జిల్లా యువజన క్రీడల అధికారి తుం బూరు సునీల్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ ఉదయ కుమార్,ఆదర్శ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ క్రిష్టఫర్,అథ్లెటిక్స్ కోచ్ శ్రీ.యం.డి.గౌస్, డీఎస్ఏ కోచ్ లు సాంబమూర్తి,అథ్లెటిక్స్ అకాడమి క్రీడా కారులు, సీనియర్ క్రీడాకారులు,యువ క్రీడా కారులు,క్రీడాభిమానులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది భారీగా పాల్గొన్నా రు.








# చౌదరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*దమ్మపేట రూరల్ జనవరి 9 ప్రభాతవార్త :*



చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతినేని వెంకట్రావు మందలపల్లిలోని చౌదరి వెల్ఫేర్ భవనంలో శుక్రవారం సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం, పారుపల్లి భద్రం, కొంక శ్రీనివాసరావు, అల్లాడ రమాదేవి, తూమాటి మల్లేశ్వరరావు, బోల్ల మోహన్ రావు, ఈలప్రోలు కిరణ్ బాబు, ఎలమర్తి కిషోర్ కుమార్, పారుపల్లి రజిని, పెనికిలపాటి హరి నాయుడు, పెనికిలపాటి కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సెలవుల ముందు ఆఖరి పనిదినం కావడంతో అన్ని పాఠశాలల్లో ఈ సంబురాలు నిర్వహించారు. భోగిమంటలు వేసి, ముగ్గుల పోటీలు నిర్వహి



ంచారు. ఈ పోటీలను భోగిమంటలు వెలిగించి ప్రారంభించిన కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత మాట్లాడుతూ విద్యార్థులలో సాంప్రదాయ విలువల గురించి అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో జరుపుకునే నమకర సంక్రమణం పండుగ వేళ్లలో కొత్త ధాన్యరాశులు ఇళ్లకు చేరుకొని అందరికి సంతోషాలు నింపే సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులంతా సంతోషాలతో కేరింతలతో డ్యాన్సులతో అలరించి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*దమ్మపేట, జనవరి 9 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో నేడు అనగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మందలపల్లి 33కెవి ఫీడర్ మరమ్మత్తుల నేపథ్యంలో 11కెవి గాంధీనగర్, రంగువారిగూడెం, మందలపల్లి, అచ్యుతాపురం ఫీడర్‌లలో గల త్రిపేజ్ సరఫరాలో అంతరాయం ఉదయం 9గంటల నుండి 12గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని అన్నారు. కావున వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## విద్యార్థులుచదువుతోపాటు సామాజిక బాధ్యతను పెంపొందించాలి

**డాక్టర్ కాప మురళీకృష్ణ లక్ష రూపాయలతో స్టడీ మెటీరియల్**

**250 మంది పిల్లలకు అందజేత**

*వైరా రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవా*

వైరా గ్రేట్ విజన్ క్లబ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైరా లో ని అన్ని మండల ప్రభుత్వ పాఠశాలలకు లక్ష రూపాయలతో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను 250 మంది పిల్లలకు అందించారు విజన్ క్లబ్ పోలీస్ శాఖ సంయుక్త వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల





విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయటం పట్ల విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు కార్యక్రమానికి గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాలరామారావు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పెట్టు చదువుతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు లయన్స్ క్లబ్లులు చేస్తున్న సేవలు అభినందినీయమని ఎస్సై పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా విద్యారంగానికి తమ వంతు సహకారం అందించడం గర్వంగా ఉందని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ ఉయ్యూరి రామకృష్ణ ఎంఈఓ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## IIన బాలభారతి ఆవరణలో ముగ్గుల పోటీలు

*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ సందర్భంగా తల్లాడ పట్టణ కాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక బాలభారతి స్కూల్ ఆవరణలో రేపు మధ్యాహ్నం గం. 2.00లకు తల్లాడ పట్టణ ప్రజలకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు దాలంశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ హుమతులు ఉంటాయని, మన ఊరి సంప్రదాయం, మన సంస్కృతి చూపించే ఈ ముగ్గుల పోటీల్లో మహిళలందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతారయం

*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*

తల్లాడ సబ్ స్టేషన్ పరిధిలోని తల్లాడ, మల్లవరం, నారాయణపురం గ్రామాలలో శనివారం ఉదయం గం. 9.00 నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు. మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నిజాలు నిర్భయంగా రాసే పత్రిక వార్త

**నిజా నిజాలు నిగ్గు తేల్చడంలో అక్షరం ఆయుధంగా ఉండాలి**

**వార్త క్యాలెండరు ఆవిష్కరణలో వైరా ఇన్చార్జ్ ఏ సి పి వసుంధర యాదవ్**

**క్యాలెండర్ ఆవిష్కరణలో వైరాలోని ప్రముఖ వ్యాపారవేత్తలు నాయకులు**

*వైరా టౌన్ జనవరి 9 (ప్రభాతవార్త)*

ఇప్పుడున్న సమాజంలో వాస్తవికతమైన అంశాలపై నిజనిజాలను నెగ్గు తేల్చడంలో అక్షరం ఆయుధంగా మారాలని వైరా ఇంచార్జ్ ఏసిపి ఐపీఎస్ వసుంధర పేర్కొన్నారు. వైరా ఏసిపి కార్యాలయంలో 2026 వార్త దినపత్రిక క్యాలెండర్ను వైరా రిపోర్టర్ నల్లమోతు శ్రీనివాసరావు, మరియు





రూరల్ రిపోర్టర్ బుచ్చి రామారావు ఆధ్వర్యంలో క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రికలో సమాజ హితం కోరే కథనాలు ప్రచురణ కావటం ఎంతో అభినందనీయమన్నారు. సమాజ ఆధునికతకు అనుగుణంగా వార్త కొత్త పుంతలు తొక్కుతూ నిజాలను నిర్భయంగా రాసి సమాజాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలన్నారు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే వారధిగా పని చేయాలన్నారు. మరియు వైరాలో ప్రముఖులు డాక్టర్ కాప మురళీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, ఠాగూర్ విద్యాసంస్థల అధినేత సంక్రాంతి రవికుమార్, మార్కెట్ చైర్మన్ బొల్లా గంగారం, మాదినేని ప్రసాద్, పెనుగొండ ఉపేందర్రావు, నూకల ప్రసాద్ రావు కొల్లా రాంబాబు, నల్లమోతు లక్ష్మీ ్మనారాయణ, మమ్మీ్మ అశోక్, లగడపాటి ప్రభాకర్ రావు, లగడపాటి బోసు, వీరంశెట్టి సీతారాములు, మిట్టపల్లి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడే కార్యకలాపాలు కొనసాగించండి

**తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి**

*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*

నిబంధనలకు లోబడే ఆలయ నిర్వహణ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అంజనాపురం ఆలయం వివాదం నెలకొనడంతో గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని ఎండోమెంట్‌కు సిఫారసు చేస్తారా, పాత కమిటీ వారు కొనసాగిస్తారా, లేక నూతన కమిటి వేసి కార్యకలాపాలు నిర్వహిస్తారా అనే విషయంపై స్పష్టత రావాలని గ్రామసభలో విన్నవించారు. ఈ సందర్భంగా కొద్ది సేపు పాత కమిటి వారికి ఆలయ నిర్వాహకులు, కొంత మందికి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా రెండు వర్గాలు కయ్యానికి కాలు దువ్వేలా సిద్ధం కావడంతో పోలీస్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌బాబు, ఎస్సై వెంకటేష్, సర్పంచ్ నల్లగొర్ల రాధ, ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.






## పట్టు పరిశ్రమతో అధిక లాభాలు అర్జిస్తున్న రైతులు

**అభినందించిన ఉద్యాన పట్టు పరిశ్రమ డైరెక్టర్ యాస్మిన్ భాష**

*వైరా రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త*

వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మల్బరీ, పరిశ్రమ ద్వారా ఒకే చోట కొంతమంది రైతులు కలిసి సామూహికంగా 30 ఎకరాలు మల్బరీ సాగు చేపట్టి అధిక లాభాలు పొందుతున్న రైతులను ఉద్యాన, పట్టు పరిశ్రమ రాష్ట్ర డైరెక్టర్ యాస్మిన్ భాష అభినందించారు. కర్ణాటక





రాష్ట్రంలోని రైతులు మాదిరిగా మన దగ్గర కూడా రైతులు ధనవంతులు కావాలని కోరారు . ఈ సందర్భంగా ఆదర్శంగా నిలుస్తున్న రైతులను డైరెక్టర్ సన్మానించారు. ఇక్కడ రైతులను విజ్ఞాన ప్రదర్శన కింద కర్ణాటక రాష్ట్రానికి తీసుకెళ్లి అక్కడ మెలకువలను పద్ధతులను నేర్చుకొని ఇక్కడ అవలంబించి రైతులు లాభాలు గడించాలని, రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో సతీష్ అనే రైతు సాగుకు యోగ్యం కానీ చౌడు భూమిలో కొబ్బరి చెట్లను నాటి అదే స్థలంలో చేపల పెంపకాన్ని చేపట్టి కొబ్బరి యొక్క వ్యర్థాలతో చేపలకి ఎరువుగా వాడి చాపల పెంపకం చేపట్టి అభివృద్ధి సాధించిన విధానాన్ని ఇతర రైతులు కూడా అవలంబించాలని కోరారు . ఈ విధానంపై అధికారులు ఒక నివేదిక పంపవలసిందిగా కోరారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్, పట్టు పరిశ్రమ అధికారి ముత్యాలు, ఉద్యాన అధికారులు అనిత శ్రీ, వేణు, విష్ణు, సహాయ పట్టు పరిశ్రమ అధికారులు కామేశ్వరరావు, దేవరాజు రైతులు పాల్గొన్నారు.

## వార్త కేలండర్ ఆవిష్కరణ

*తల్లాడ, జనవరి 09, ప్రభాతవార్త*

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వార్త జాతీయ దిన పత్రిక కేలండర్‌ను తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేలండర్ అందంగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, డిప్యూటి తహశీల్దార్, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, వార్త రిపోర్టర్ ఎండి. బహదూర్, తల్లాడ పంచాయితీ ఈఓ ఎన్‌యుఎంవి. కృష్ణారావు, జిపిఓలు వెంకట్, హనుమంతరావు, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

## - సదస్సులో వినతిపత్రం ఇచ్చిన సర్పంచ్ "అమ్ములు"



**సత్తుపల్లి జనవరి 9 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో పలు వీధుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని బేతుపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) గంగారంలో గురువారం జరిగిన విద్యుత్ సదస్సులో అధికారులకు వినతిపత్రం అందించారు. గ్రామంలో ఎస్సి కాలనీలో సుమారు 50 ఇల్లు మీద నుండి 11 కేవీ విద్యుత్ వైర్లు కిందగా వెళ్తున్నాయని చేతులు ఎత్తితే వైర్లు తగిలేటట్టు ఉందని, గాలి దుమ్ములు వర్షాలు సమయంలో సైతం వైర్లు ఎక్కడ ఇళ్లమీద తెగిపడతాయని భయం గుప్పెట్లో జీవిస్తున్నా రాణి కాలనీవాసులు బాధలను సర్పంచ్ అమ్ములు సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. చిన్నపిల్లల సైతం డాబాపైకి ఎక్కి ఆడుకునేటప్పుడు వైర్లు తగులుతాయేమోనని భయంతో గడుపుతున్నారని సర్పంచ్ అధికారులకు వివరించారు. అలాగే గ్రామంలో 10 మిడిల్ విద్యుత్ స్తంభాలు అవసరమని, అలాగే బీసీ కాలనీలో 100 ఇళ్ళకి సంబంధించి కేబుల్ వైరు పాడైపోయిందని, ఆస్థానంలో కొత్త వైరు అవసరం ఉందని, ఎస్సీ కాలనీలో కూడా 2 00ఇళ్లకు కేబుల్ వైరు పాడైపోయి ఉందని, లాంగ్ సర్వీసులో 50 ఉన్నాయని వాటికి స్తంభాలు, వైరు, అవసరమని, సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు పలు కాలనీలకు కావాలని,గ్రామపంచాయతీలో ఒక త్రీఫేస్ సర్వీస్ కావాలని బోరు వేసి ఖాళీగా ఉందని, తదితర సమస్యలను విద్యుత్ అధికారులు పరిష్కరించాలని లిఖితపూర్వకంగా సర్పంచి అమ్ములు అధికారులకు అందజేశారు. స్పందించిన విద్యుత్ శాఖ డి రాములు, ఏడి ప్రసాద్‌బాబు త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని సర్పంచ్ కిహామీ ఇచ్చారు.

# పలు ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కల్లూరు, జనవరి 09, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల, విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో డిఏఓ కరుణ శ్రీ పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి ముగ్గుల పోటీలు నిర్వహించి జనవరి 26న బహుమతులు అందజేస్తానని తెలిపారు. తెలంగాణలో సంక్రాంతి పండుగ వారం రోజులు పాటు రోజుకో విధంగా ప్రజలు పలు విధాలుగా జరుపుకుంటారని ఈ సందర్భంగా విద్యార్థులకు ధన్యవాదములు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సుందరంగా రంగురంగులతో విద్యార్థులు ముగ్గులను అలంకరించారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సొసైటీని తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ..

## - సొసైటీలో యూరియా నిల్వలను పరిశీలించిన సెక్రటరీ సురేంద్రమోహన్....



**సత్తుపల్లి జనవరి 9 ప్రభాతవార్త :**

సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్)ను రాష్ట్ర వ్యవసాయ అనుబంధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ కె సురేంద్రమోహన్ ఐఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొసైటీలో యూరియా నిల్వలు అమ్మకాలు కొనుగోలు కు సంబంధించిన వివరాలను, ఈపిఓఎస్ నిల్వ లు, భౌతిక తనిఖీల అనంతరం రైతులతో ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్ ముఖాముఖి రైతులతో మాట్లాడి యూరియా రైతులు వాడకంపై వివరాలుఅడిగితెలుసుకున్నారు. అనంతరం డిసిసిబి బ్రాంచి నందు రైతుల పంటరుణాలు, పాడిగేదెలపై రుణాలు, గృహ రుణాలపై తదితర అంశాలపై బ్యాంక్ అధికారులతో ముచ్చటించారు. భవిష్యత్తులో సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత సేవలందించాలని సురేంద్రమోహన్ బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు కే విజయ్ కుమార్, డి సి ఓ జి గంగాధర్, బ్యాంకు సీఈవో ఎన్ వెంకట ఆదిత్య, ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, ఏవో శ్రీనివాసరావు, డిసిసిబి మేనేజర్ కిషోర్ కుమార్, సొసైటీ సీఈవో సిహెచ్ వీరస్వామి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వార్త దినపత్రిక నూతన కేలండర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్



**కల్లూరు, జనవరి 09, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నూతన వార్త దినపత్రిక క్యాలెండర్ ను మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో ప్రజా సమస్యలపై వార్తలను ప్రచురిస్తున్న, ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా నిత్యం సేవలందిస్తున్న వార్తాపత్రిక యాజమాన్యానికి, కల్లూరు మండల రిపోర్టర్ కాకిత రామారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేశ్వరరావు, దామాల దయాకర్, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆంప్లిఫైర్, మోత్ వితరణ



**కల్లూరు, జనవరి 09, ప్రభాతవార్త:** సంగం శంభయ్య – తిరుపతమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మల్లయ్య, కళాశాల పూర్వ విద్యార్థి లయన్ సంగం వెంకట పుల్లయ్య (మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్, భద్రాచలం) ఆధ్వర్యంలో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒక ఆంప్లిఫైర్ , మోత్ ను శుక్రవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి లయన్ సంగం వెంకట పుల్లయ్య విద్యార్థులకు ప్రేరణాత్మక అవగాహన తరగతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ షకీలా భాను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలక దశ అని, ప్రస్తుతం పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఇష్టంతో, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. తరాలు మారితేనే సమాజం మారుతుంది అని, మీ తరం సరైన దిశలో ముందుకు సాగితే వచ్చే తరాలు అభివృద్ధి బాటలోకి రావడం ఎంతో సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం సభ్యులు, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ వెంకట పుల్లయ్య, లయన్ రఘు రామ్ చేతుల మీదుగా ఆంప్లిఫైర్, మోత్‌ను కళాశాల ప్రిన్సిపాల్ షకీలా భాను మరియు లెక్చరర్ కె శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు కె. శ్రీనివాసరావు, కె. కిరణ్ కుమార్, జె.వి.ఎల్. ప్రసన్న, టి.పుల్లారావు, బి. శ్రీరాములు, జి. జ్యోతి, కలావతి, నాగరాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించిందని కళాశాల అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.




# సత్తుపల్లిలో ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు....

**సత్తుపల్లి జనవరి 9 ప్రభాతవార్త:**



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం తో ఘనంగా ముగిశాయి. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులను అందజేయడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంటు బిజెపి కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ ని విరం రాజు, సత్తుపల్లి సిరి గోల్డ్ డైమండ్ షోరూం అధినేత కూసం పూడి కళ్యాణ్ రామ్ లో ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను అందించారు. ఫైనల్ మ్యాచ్‌లను తిలకించేందుకు అశేష సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ని వీరరాజు, సత్తుపల్లి సిరి గోల్డ్ డైమండ్ షోరూం అధినేత కుసంపూడి కళ్యాణ్ రామ్ హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, మ్యాచ్‌లను ప్రారంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి శతజయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాల్లో భాగంగా, యువతను క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశామని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర అన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లోరుద్రాక్షపల్లి జట్టు మొదటి బహుమతిని, బుగ్గపాడు జట్టు రెండో బహుమతిని,కొమరం భీమ్ కాలనీ జట్టు మూడో బహుమతినిగెలుచుకున్నాయి. చదువుతో పాటు క్రీడలను కూడా యువత జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. వాజ్పేయి హయాంలో క్రీడలకు ఇచ్చిన ప్రాధాన్యతను కొనసాగిస్తూ, నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా క్రీడలకు విశేష ప్రోత్సాహం లభిస్తున్నదని తెలిపారు. యువత క్రీడలను ఒక జీవన విధానంగా స్వీకరించి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్, మాజీ మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, కార్యదర్శి కార్తీక్ యాదవ్, సాయి వర్ధన్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కల్లూరు, జనవరి 09, ప్రభాతవార్త:**




కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శుక్రవారం ఉద్యయ 9:00 గంటల నుండి 01:00 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని ఏఈ ఎండి అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి లైన్లు క్రింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా పెద్దకోరుకొండి పరిధిలో గల పెద్దకోరుకొండి, చెన్నూర్రు, పోచారం, లింగాల, వెన్నవెల్లి, చిన్నకోరుకొండి, మర్లపాడు, తెలగారం, తాళ్లూరు, టి.వెంకటాపురం, యెర్రబోయినపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున ఆయా గ్రామాల ప్రజలు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు లక్ష్యంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల యాత్ర

**రెండు తెలుగు రాష్ట్రాలలో**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రచార యాత్ర**

**20 నుంచి భక్తరామదాసు జన్మస్థలం నుంచి ప్రారంభం**

**సిద్ధార్థ యోగ విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్.రామచంద వెల్లడి**

*నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

ఆరోగ్య వంతమైన సమాజం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల యాత్రను భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు సిద్ధార్థ యోగ విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్.రామచంద వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సిద్ధార్థ యోగ విద్యాలయం నందు స్థానిక విలేకరులతో డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల ప్రచార పాదయాత్రను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. రైతులు, ప్రజల సంక్షేమం, ఆరోగ్యవంతమైన సమాజం కోసం, కాలుష్య



రహిత సారవంతమైన భూమిని కాపాడుకోవటం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల యాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. నేటి సమాజంలో పెరిగిపోతున్న కాలుష్యం, విష రసాయనాలు వాడకం వీటి ద్వారా విషాలు చేరటం వలన ఆహారం కలుషితమై అనారోగ్యాలు పెరుగుతున్నాయిని అన్నారు. దీనికి పరిష్కారం భూమాతను రక్షి ంచుకోవటం, కాలుష్య రహితంగా ఉన్న భూమిని కాపాడుకుని సారవంతమైన భూమిగా చేసుకోవాలని ఆయన చెప్పారు. దీని వలన మంచి పంటలు పండి ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని అన్నారు. భూమి బాగుండాలి, రైతు బాగుండాలి పంట బాగుండాలి అవి తిన్న ప్రజా సమూహాలు బాగుండాలనే లక్ష ్యంతో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో చిన్న జీయర్ స్వామి సుఫల యాత్ర చేపట్టారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం సాగిస్తున్న ఆరోగ్య వ్యవసాయ ఉద్యమంగా ఆయన చెప్పారు. ఈ యాత్ర పరమ భక్తగ్రేసరుడు,( కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు చెప్పారు. 20 వ తేదిన సిద్ధార్థ యోగ విద్యాలయం ఆవరణలో పాత కాలపు సాంప్రదాయపు వ్యవసాయ పరికరాలు ప్రదర్శన, ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషదాలైన దేశవాళీ 150 రకాల పప్పు దినుసులు, 12 రకాల వరి బియ్యం, 50 రకాల చేతి వృత్తుల కళారూపాల ప్రదర్శన, 250 రకాల ఔషధ మొక్కల ప్రదర్శన ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం భక్తరామదాసు ధ్యాన మందిరం వరకు పాదయాత్రతో వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. ఈ యాత్ర లో అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అర్చక సంఘం జిల్లా నాయకులు తూపురాణి మధుసూదనాచార్యులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

*నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన గొర్రెల, మేకలకు నట్టల నివారణ కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, అనాసాగారం సొసైటీ అధ్యక్షుడు



ఎడ్ల తిరుపతిరావు వెల్లడించారు. శుక్రవారం అనాసాగారం గ్రామంలో మూగజీవాలకు నట్టల నివారణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ఎడ్ల తిరుపతి రావు మాట్లాడుతూ గొర్రెలు, మేకలు పెంపకందారులు వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు వెంటనే అందించాలని కోరారు. పెంపంకందారులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా పశువైద్యాధికారుల సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు, సంఘం ఉపాధ్యాక్షుడు నోముల వెంకటనారాయణ, కార్యదర్శి చిర్రా రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్. ప్రారంభం

*కారేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త*

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఐదు మండలాల స్థాయి.. క్రికెట్ టోర్నమెంట్ సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ క్రీడలతో జాతీయ గుర్తింపు వస్తుందని యువత కోసం టోర్నమెంటును నిర్వహిస్తున్నటువంటి కారేపల్లి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీకి ప్రత్యేక ధన్యవాదాలు, తెలిపారు ఆటలు అనేవి మానసిక ఉల్లాసానికి, శారీరక పట్టుత్వానికి,ఆరోగ్యం కరమైనవి, స్నేహభావం, సమానత్వానికి ప్రతీకలని వారు పేర్కొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమారుడు విగ్నేష్ నాయక్, సింగరేణి సీఐ ఎన్ సాగర్, ఎస్సై బి గోపి, తాసిల్దార్ ఏ.రమేష్, ఎంపీ ఓ రవీంద్రప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకురాలు పగడాల మంజుల, ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి, భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హిరలాల్, నాయకులు ఉమాశంకర్, సర్పంచ్ మత్రు, ఆధర్ల రాములు, ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు. శేఖర్ పంపించు






## అంగన్ వాడీ కేంద్రంలో యూనిఫాం అందజేత..

*కూసుమంచి, జనవరి 9 (ప్రభాతవార్త) :*

అంగన్ వాడీ కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని గైగొల్లపల్లి సర్పంచ్ బాదవతు అనుషాసైదులు అన్నారు. గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ అనుషా, ఉప సర్పంచ్ జిల్లా లింగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, సెక్రెటరీ చంటి, స్కూల్





హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచులకు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అంగన్ వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా విద్యార్థులందరూ ఏకరూప దుస్తులతో ఉండాలనే ఉద్దేశంతో యూనిఫాం అందించిందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులకు మానసిక ఆనందం కోసం అనేక రకాల ఆటలు, పాటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పలత, గైగొల్లపల్లి సర్పంచ్ అనుష, ఉప సర్పంచ్ లింగయ్య ,అంగన్వాడి టీచర్లు గుగ్గిళ్ళ యశోద, టి పద్మ, ఏ బుబా, బి .శారదా, వి రుక్మిణి ,ఆయా రేణుక , గ్రామ దీపిక లలిత, అశాలు,ఏ ఎన్ ఎం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధే ధ్యేయం

**ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

*నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధే ధ్యేయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సర్వసభ్య సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత మూడు నెలల ఆదాయం, ఖర్చుల వివరాలను చదివి వినిపించారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలు, స్టడీ టూర్, హైదరాబాదు, మత్కేపల్లి మార్కెట్ లకు ఒక రెగ్యులర్ ఎంప్లాయిని, ఇద్దరు అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ ఇబ్బందిని పంపిస్తూ తీర్మానం చేశారు. పైనంపల్లి వద్ద వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సూరేపల్లి రవి, చిట్టూరి అచ్చయ్య, బగ్గ నాయక్, మొక్క ఉపేందర్, చాట్ల సత్యనారాయణ, బానోత్ సైదానాయక్, ప్రత్యక్ష శ్రేణి కార్యదర్శి ఏ.పంతులు, గ్రేడ్ 3 సెక్రటరీ వి.నాగేశ్వరి, జేఎంఎస్ లు ఏ.పీక్ల, పి.పవన్ కుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు



## నేడు కామేపల్లిలో ఈజీఎస్ సామాజిక తనిఖీ

**ప్రజా వేదిక ఎంపీడీవో రవీందర్, ఏపీవో శ్రీరాణి**

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం ( ఈజీఎస్ ) కామేపల్లి మండల 16వ,విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను శనివారం ఉదయం 10 గంటలకు కామేపల్లి రైతు వేదికలో నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీవో జీ.రవీందర్,ఏపీవో అద్దంకి శ్రీరాణి శుక్రవారం తెలిపారు.1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన పనులపై సామాజిక తని ఖీ బృందం 22 డిసెంబర్ 2025 నుండి 8 జనవరి 2026 వరకు నిర్వహించిన తనిఖీ తుది నివేదికను ప్రజా వేదికలో న్ వ ు ర్ి ్ు ం చ్ డ్ ం జరుగుతుందన్నారు. ఈ ప్రజా వేదికలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొనాలని వారు కోరారు.



# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**16న ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రి ప్రారంభం**

**ప్రతిపాదిత పనులపై అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష**

మధిర జనవరి 9 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధిర క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అతను కలెక్టర్ డా. శ్రీజ తో కలిసి రెవిన్యూ మున్సిపల్ వైద్య ఆరోగ్యశాఖ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మధిర పట్టణంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన ఆయన ఏ మేరకు పూడ్చివేత పనులు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ డి ఈ నరేష్ రెడ్డి కమిషనర్ సంపత్ కుమార్ లను ఆదేశించారు. మధిర పట్టణంలో నిర్మాణం పూర్తయి ఇతర మౌలిక సదుపాయాల కోసం 6 కోట్లతో చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి పనులు ఏ మేరకు పూర్తయ్యాయని వైద్యశాఖ అధికారులను అడిగిన ఆయన ఈనెల 16న ఆసుపత్రి ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే పట్టణంలో ప్రతిపాదిత ఐటి హబ్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్ భవన నిర్మాణం కు సంబంధించి స్థల సేకరణ పై తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఆర్డిఓ నరసింహారావు వివరాలు అడిగారు. అలాగే మండల పరిధిలో ఏర్పాటుచేయతలు పెట్టిన ఇండస్ట్రియల్ పార్క్ పనుల పురోగతి విషయమై అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ డెవలప్మెంట్ అండ్అడ్వైజరీ కమిటీ వార్డుల్లో పర్యటించి సేకరించిన సమస్యల పై అవసరమైన అభివృద్ధి పనులు పై అధికారులతో సమాలోచనలు చేసిన ఆయన పట్టణంలో వీధి వ్యాపారుల దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన స్థలాలను పరిశీలించాలని అదనపు కలెక్టర్ శ్రీజ కు ఆదేశాలు జారీ చేశారు.

# గ్రామీణ సుపరిపాలనపై మంత్రి పొంగులేటి ఫోకస్

**సర్పంచులకు సన్మానం, అభివృద్ధి పనుల శంకుస్థాపన**

ఇల్లందు, జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి సుపరిపాలన కీలకమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇల్లందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఇంటింటికీ చేరేలా సర్పంచులు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ సుపరిపాలనతో ఎన్నికల విజయాలుగత రెండేళ్లలో ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేసిన సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దృష్టిలో పడి 69!! ఓట్లతో విజయం సాధించాయని మంత్రి తెలిపారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతుబంధు వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని వివరించారు. మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు.



అలాగే, మహిళలకు డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు, సారే రూపంలో చీరలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టుతో సాగుతాగునీరు: నియోజకవర్గ లక్ష ్యంనియోజకవర్గంలోని ఐదు మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించడమే తమ లక్ష ్యమని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే బడ్జెట్‌లో దీనికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు దరి చేరుతాయని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజల ఆశీస్సులు దండిగా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ సత్తా101 సర్పంచ్ స్థానాలు గెలుపుఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 101 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి పరిపాలనలో సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో సర్పంచులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. వచ్చే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక స్థానాలు గెలిచేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు పట్టణాన్ని అద్దంలా మారుస్తాంమంత్రి హామీఇల్లందు మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, పట్టణాన్ని అద్దంలా తీర్చిదిద్దుతామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. శుక్రవారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 1,4,7,8,9,18,22,24 వార్డులలో రూ. 3.17 కోట్ల నగర అభివృద్ధి నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, ఇల్లందు డిఎస్పి చంద్రబాబు, సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షేమ సంబురం

**రూ.22.20కోట్ల సంక్షేమ పథకాల చెక్కులు అందించిన కూనంనేని**

**అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తున్నాం**

**పేదల ఆర్థికభారాన్ని మోయడం అభినందనీయం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం ,ప్రభాతవార్త, జనవరి,9

కొత్తగూడెం నియోజకవరంలో సంక్షేమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మి ్రషాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన



రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు, ప్రజాసంక్షేమ పథకాలకు సమప్రాధాన్యతనిస్తున్నామని, పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షేమపథకాలు, అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికభారాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి ్ర పథకం ఆర్థిక భరోసానిస్తుండగా, ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుచేసి చిత్తశు ద్ధిని నిరూపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తినమ్మకాన్ని కలిగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ కలెక్టర్ పానెం కృష్ణ, తహసీల్దార్లు వనం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, సర్పంచులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# దంతెవాడ భారీగా లొంగిపోయిన మావోయిస్టులు

**63 మంది లొంగుబాటు**

**లొంగిపోయిన వారిపై కోటి 19 లక్షల 50వేల రివార్డు**

చర్ల, జనవరి9,( ప్రభాతవార్త )

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల వరుస లొంగుబాట్లు జరుగుతున్నాయి. శుక్రవారం దంతెవాడ జిల్లా ఎస్పీ ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిపై 1కోటి 63 లక్షల 50వేల రివార్డు ఉన్నట్లు బస్తర్ ఐజి సుందర్ రాజ్ దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ లు తెలిపారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న పునరాస విధానానికి ఆకర్షితులై వీరందరూ లొంగిపోయినట్లు తెలిపారు. మావోయిస్టుల లొంగుబాటుకు ప్రభుత్వం చేస్తున్న కృషితోపాటు డిఆర్జీ బస్తర్ ఫైటర్స్ సిఆర్పీఎఫ్ బెటాలియన్ సభ్యులు కృషిచేసారని వారిని పోలీసు అధికారులు అభినందించారు. వీరిలో 18 మహిళలు 45 మంది పురుషులు ఉన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా చూస్తారని ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అమిత్ షా విధించిన గడువులోపే మావోయిస్టులు లొంగిపోయే ఆస్కారం కనిపిస్తుంది ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే గత రెండేళ్ల కాలంలో దండకారణ్యంలో పదుల సంఖ్యలో ఎన్ కౌంటర్లు జరిగాయి. ఆయా ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు ఎందరో మృతిచెందారు. ఉద్యమాన్ని నడిపించే అగ్రనేతలు లొంగుబాట్లకు తెరతీవడంతో క్రిందిస్థాయి కేడర్ సైతం లొంగిపోతున్నారు. మావోయిజం అంతిమ దశకు చేరుకున్న క్రమంలో మరిన్ని లొంగుబాట్లు ఉండే అవకాశం ఉంది.

# సింగరేణిలో ప్రత్యేక వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూలు

ఇల్లందు అర్బన్,జనవరి 9, ప్రభాతవార్త:




12 స్పెషలిస్ట్ పోస్టుల కోసం హాజరైన 61 మంది అభ్యర్థులుడైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూల నిర్వహరెండు రోజుల్లో మొత్తం 32 పోస్టుల ఎంపిక కోసం హాజరైన 135 మంది అభ్యర్థులుసింగరేణి భవన్, జనవరి 09, 2026. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థలోని వివిధ ఏరియా ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి శుక్రవారం రెండో రోజు కూడా ఇంటర్వ్యూ ప్రక్రియ కొనసాగింది. డైరెక్టర్ పర్సనల్ శ్రీ గౌతమ్ పొట్రు సారథ్యంలో ప్రభుత్వ వైద్య నిపుణులు ఇంటర్వ్యూ ప్యానెల్ గా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. రెండవ రోజున 7 అనస్థీటిస్ట్ పోస్టులు, 1 పాథాలజీ, 1 సైకియాట్రిస్ట్ పోస్టులతో పాటు 3 హెల్త్ ఆఫీసర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు రోజుల్లో కలిపి 32 స్పెషలిస్ట్ డాక్టర్ల ఎంపిక కోసం మొత్తం 135 మంది యువ వైద్య నిపుణులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నియామక ప్రక్రియ అనంతరం త్వరలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా హాస్పిటల్ లలో వైద్య నిపుణులను కేటాయించడం జరుగుతుందని వైద్యశాఖ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున జనరల్ మేనేజర్ పర్సనల్ (ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ !! రిక్రూట్ మెంట్ సెల్) మురళీధర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల పాల్గొన్నారు.

# పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మలు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు అంబరాన్నం టిన సంక్రాంతి సంబరాలు

### .పాఠశాల డైరెక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు.

*ఏన్కూరు, జనవరి 09, ప్రభాత వార్త :*

పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు పట్టు కొమ్మలు అని మనలో ఐక్యతకు నాందిని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీ ష్ మీడియం పాఠశాల ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వ హించారు. న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో సంబరాలు అం బరానంటాయి.ఈకార్యక్రమానికి పాఠశాల చైర్మన్ పోతినేని భూమేశ్వర్ రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.విద్యార్థులకు పండగగల విశిష్టత..సాంప్ర దాయాలు సంస్కృతిల విషయాలు అర్థమయ్యేలా పాఠశాల ప్రాంగణాన్ని రం గవల్లులతో చూడ ముచ్చటైన రంగు రంగుల ముగ్గులతో..తోరణాలతో పల్లె టూరి వాతావరణానికి అను కూలంగా అలంకరించారు.విద్యార్థులు సాంస్కృ తి కార్యక్రమాలతో అలరిం చారు.సంప్రదాయ దుస్తులతో సంక్రాంతి శోభనుతీసుకొచ్చారు.హరిదాసుల వేషధారణ..రంగవల్లులు..భోగిమంట..గాలిపటాలు ఎగురవేయడంలో చిన్నారులు సందడి చేశారు.పాఠశాలలో చిన్నారులకు హరిదాసు వేషధారణ గావించడమే కాకుండా భోగి మంటలు..గొబ్బిళ్లు..ముగ్గులు వేయించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పోతినేని భూమేశ్వర్ రా వు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుత కాలంలో చిన్నా రులకు పండుగల విశిష్టతను వివరించే వి ధంగా పాఠశాల స్థాయిలోనే పండుగల సాంస్కృతిని కనుల ముందు చూపి స్తామన్నారు.సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగ అని..చిన్నా రులు..మహిళలు..ముఖ్యంగా రైతులకు ఈపండుగ చాలా విశిష్టమైన పండు గని ఆయన అన్నారు.నిత్యం విద్యార్థులకు విద్యాబోధనే కాకుండా..తెలుగు పండుగలు..సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తామని. .చిన్నారులలో పండుగ అనుభూతి కలిగిస్తుందని ఆయన అ న్నారు.పల్లె ప్రాంతాలలో సంక్రాంతి వేడుకలు. .గంగిరెద్దులు..హరిదాసులు నామస్మరణ..కళ్లకు కట్టినట్లకు చూపించడంతో చిన్నారుల ప్రతిభను ఆయన ప్ర త్యేకంగా అభినందించారు.విద్యార్థులు సంక్రాంతి సంబరాలను సంతోషంగా జరుపుకోవాలని..గాలిపటాలు ఎగరే వేసేట ప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. అదేవిధంగా భోగిభా గ్యాలు కలగాలని..ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. యాజమాన్యం. .ఉపాధ్యాయ బృం దం సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.కనుమరుగై పోతున్న సంక్రాంతి సాంప్రదాయాలు ఈతరం విద్యార్థిని..విద్యార్థులకు..కళ్ళ కి కట్టినట్లుగా నిర్వహించారు.విద్యార్థులు సంక్రాంతి సంబరాలలో భాగమైన టువంటి భోగి పండ్లు..భోగి మంటలు..గోదారంగనాథుల కళ్యాణం..పిండివం టలు..మరియు రంగవల్లుల విశిష్టతను తెలిపారు.సంక్రాంతి పాటలపై విద్యా ర్థుల నృత్య ప్రదర్శన ఈ కార్యక్ర మానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యా ర్థుల కేరింతలతో..ఆనందోత్స వాలతో..పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది.పాఠశాలలో చిన్నారులు వేసిన వేషధారణ పలువురిని ఆకట్టుకుంది.పాఠశాలలో సంక్రాంతి వేడుకలను తిలకించిన అతిథులు ఆనంద వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ సాయి..ఉపాధ్యాయులు..విద్యార్థుల తల్లి దండ్రులు..తదితరులు పాల్గొన్నారు.





## గరిడేపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా సన్మానం

### సన్మానించిన హెచ్ఎం తోటమల్ల పవన్, ఉపాధ్యాయులు

### అంగన్వాడి పిల్లలకు యూనిఫాం పంపిణీ పండుగ వాతావరణం లో అక్షరాభ్యాసం, శ్రీమంతాలు

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ ను శుక్రవారం పంపిణీ చేశారు. సీమంతాలు,అక్షరాభ్యాస కార్యక్రమముకు మొదటిసారిగా పాఠశాల కు విచ్చేసిన నూతన సర్పంచ్ ధరావత్ కంసేలి,ఉప సర్పంచ్ సుధాకర్,వార్డు సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయు లు తోటమళ్ళ పవన్, ఉపాధ్యాయులు దేవా సింగ్,అంగన్వాడీ సూపర్ వైజర్ వి. లలిత,అంగన్వాడి టీచర్లు బుజ్జి,జమున ఘనంగా సన్మానించారు.ఈ



సందర్భంగా ప్రధానో పాధ్యాయులు పవన్ మాట్లాడు తూ సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు మెం బర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి పాఠశాలలో నెలకొన్న పరిస్థితుల ను,పిల్లల అభివృద్ధిని వివరించారు. కాగా పాఠశాల నిర్వహణ, ఉపాధ్యా యుల పనితీరు, విద్యార్థులకు విద్యా బోధన, పాఠశాల అభివృద్ధి, మధ్యా హ్న భోజన పథకం అమలు పై సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు సంతృప్తిని వ్యక్తం చేసి అభినందించారు.సర్పంచ్ ధరావత్ కంసేలి గారు మాట్లాడుతూ ఇలాగే మీ విధులు మీరు సక్రమంగా నిర్వర్తించండి అని చెప్తూ, పాఠశాలకు ఎటువంటి అవసరం వచ్చినా మేము మీకు సహాయ సహకారాలు అందించి, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి ధరావత్ కంసేలి గారు, ఉపసర్పంచ్ సుధాకర్ గారు, వార్డు మెంబర్లు ధరావత్ వీరన్న, గుగులోత్ బావ సింగ్, జరపల వెంకన్న , రమేష్, గరిడేపల్లి గ్రామ యూత్ లీడర్ ధరావత్ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్, ఉపాధ్యాయులు జె. దేవసింగ్, అంగన్వాడి సూపర్ వైజర్ లలిత గారు, అంగన్వాడి ఉపాధ్యాయులు జమున, బుజ్జి, స్కావెంజర్ కాంతి, ఆయాలు లక్ష్మి, సునీత, గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు, మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే సాయిబాబా మందిరం దగ్గరముగ్గుల పోటీలు

*వైరా పట్టణం డిసెంబర్ 9 ప్రభాత వా*

వైరా ఐదవ వార్డులోని సాయి బాబా మందిరం దగ్గర మధ్యాహ్నం రెండు గంటలకు ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ సమైక్యతను ముడిపెడుతూ మన సాంప్రదాయాలను గౌరవించడం కోసమే ముగ్గుల పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుసునీత పేర్కొన్నారు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని ఆమె యువతకు పిలుపునిచ్చారు మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి మరియు కన్సోలేషన్ బహుమతులు తో పాటుగా ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు కలవని ఆమె తెలిపారు. ముగ్గులు రంగులు తదితర అలంకరణ సామాగ్రి పోటీ దారులు తెచ్చుకోవాలని సునీత తెలిపారు. కావున పట్టణ మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆమె తెలిపారు.

## ముచ్చర్ల అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అన్నప్రాసనాలు, అక్షరాభ్యాసం యూనిఫాం పంపిణీ

### చేసిన సూపర్వైజర్ కృష్ణకుమారి

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో 1,4 అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసన లు, అక్షర అభ్యాసం, పిల్లలకు యూని ఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి,ముచ్చర్ల సెక్టార్ సూపర్వైజర్ కృష్ణ కుమారి,అంగన్వాడీ టీచర్ ఆదిలక్ష్మి, పిల్లలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.





# బెటాలియన్ లో ముగిసిన క్రీడా పోటీలు...

## హాజరైన మంత్రి సీతక్క ఎమ్మెల్యే....

*సత్తుపల్లి జనవరి 9 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం బి గంగారం 15 వగిరిజన బెటాలియంలో గత మూడు రోజులుగా నుండిజరుగుతున్న క్రీడాల పోటీలు శుక్రవారం తో ముగిసాయి. బెటాలియన్ పోలీస్ సిబ్బంది దాదాపు 200 మంది ఈ క్రీడా పోటీల్లో పాల్గొనగా తొలి రోజున ఈ పోటీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ పోటీలు మూడు రోజులపాటు గంగారం పోలీస్ బెటాలియన్ ఆవరణలో తగ్గాఫ్ వార్, 100, 200,400,600,800, మీటర్ల రన్నింగ్ పోటీలు దిగ్విజయంగా జరగగా ఈ క్రీడలు వీక్షి ంచటానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంకు ముందు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందులకు గౌరవ వందనం స్వీకరించారు.నిత్యంవిధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఈ క్రీడా పోటీలు వల్ల ఎంతో మానసిక ఉల్లాసం దేహదారు ఢ్యాంతో పాటు సంతోష్ దాయకంగా ఉంటుందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గిరిజన బెటాలియన్లో మూడు రోజులు పాటు నిర్వహించిన క్రీడా పోటీలు ముగింపు రోజైన శుక్రవారం ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై బెటాలియన్ లో పోలీసులకు క్రీడ లు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అని మంత్రి అన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఉంటూ ప్రజల కోసం సేవలందిస్తున్న పోలీసులు క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి పోలీస్ కమాండెంట్ పెదబాబు, ఇతర అధికారులు సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు. మంత్రి సీతక్క మేడారం నుంచి రోడ్డు మార్గంగా వచ్చిన ఆమెకు మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, కాంగ్రెస్ శ్రేణులతో ఎదురుగా వెళ్లి స్వాగతం పలికారు. బెటాలియన్ పోటీలు ముగింపు రోజైనా గంగారంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క , ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు,హాజరు కాగా స్థానిక సర్పంచి, సత్తుపల్లి కల్లూరు ,ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ ల నుస్టేజి పైకి పిలవకుండాఉన్నందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొంది. ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ లేకపోవడం పట్ల అధికార పార్టీ నాయకు లు చర్చించుకోవడం విశేషం.





## ముచ్చర్ల వసతి గృహాన్ని సందర్శించిన ఎంపీడీవో

**పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ అమలును**

**పరిశీలించిన ఎంపీడీవో రవీందర్**

*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులంల బాలుర వసతిగృహంను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.రవీందర్ సందర్శించారు.వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులకు పలు సూచనలు చేశారు.వంటగదిని విద్యార్థులు ఉంటున్న వసతి గదులను,కిచెన్ రూములను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.వసతి గృహ సంక్షేమ అధికారి జే.వేణు,సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.తొలుత పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కూడా పంపిణీ చేశారు.

## బాధిత రైతులకు అండగా బిఆర్ఎస్ లీగల్ సెల్

**అవసరమైతే న్యాయపోరాటం అధికార దుర్వినియోగానికి పాల్పడితే సహించం**

**రైతుల అనుమతులు లేకుండా పట్టా భూముల్లో రోడ్డు నిర్మాణం**

**తగదు జిల్లా న్యాయవాది జేఏసీ చైర్మన్ బిచ్చాల**

*తిరుమలరావు కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

రైతుల అనుమతులు లేకుండా పట్టా భూముల్లో అధికార పార్టీ కి చెందిన నాయకులు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం తగ దని జిల్లా న్యాయవాది జేఏసీ చైర్మన్ బిచ్చాల తిరుమలరావు,జిల్లా లీగల్ సెల్ ప్రతినిధులు మల్లెబోయిన వల్లరాజు,చిం తల వెంకటేశ్వర్లు,చేకూరి ముక్తేశ్వరరావు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెం పాటి శ్రీనివాసరావు,కామేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు తీర్థాల చిదంబరరా వు,జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసా ద్ నాయక్ అన్నారు.కామేపల్లి మండలం కొత్త లింగాలలో శుక్రవారం ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు.బాధిత రైతులకు అండగా ఉంటా మని స్పష్టం చేశారు.అవసరమైతే ఈ విష యంలో తాము న్యాయ పోరాటానికి కూ డా వెనుకాడమన్నారు.బిఆర్ఎస్ లీగల్ సెల్ బాధిత రైతుల పక్షాన నిలిచి న్యాయ పోరాటం చేస్తుందని తెలిపారు.రైతులకు నష్టం కలిగిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరారు.అధికా ర పార్టీకి చెందినవారు దౌర్జన్యాలకు పా ల్పడితే ఉపేక్షి ంచేది లేదన్నారు.బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన రైతుల భూముల్లో ఉద్దేశపూర్వకంగానే రోడ్డు నిర్మాణ పను లను చేపట్టటం ఎంత మాత్రం తగద న్నారు.ఈ విషయంపై బాధిత రైతులు పో లీసులకు,పంచాయితీరాజ్, రెవెన్యూ అ ధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు.తొలుత బీఆర్ఎస్ లీగల్ సెల్ బృందం బిచ్చాలా తిరుమలరావు ఆధ్వ ర్యంలో మల్లెబోయిన వలరాజు,చింతల వెంకటేశ్వర్లు,చేకూరి ముక్తేశ్వరావులు రోడ్డు నిర్మాణాన్ని,రైతుల భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం పం చాయితీరాజ్ డీఈ తో మాట్లాడి పట్టదా రు రైతుల అనుమతి లేకుండా,అధికార పార్టీ ఒత్తిళ్లతో రోడ్డు పనులు ప్రారంభిస్తే చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.రైతులకు న్యాయం జరగకుండా అక్రమంగా పనులు చేపట్ట డాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో నూ సహించదని తెలిపారు.అక్రమ రోడ్డు పనులను అడ్డుకున్న రైతు వంశి పై త ప్పుడు ఫిర్యాదు చేయటం సమంజసం కాదన్నారు.బీఆర్ఎస్ పార్టీ రైతుల హక్కు ల కోసం, అక్రమాలకు వ్యతిరేకంగా చివరి వరకు పోరాడుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బిఆర్ ఎస్ మండల నాయకులు పుచ్చకాయల బాబు, పుచ్చకాయల ఉదయ్, బత్తుల పుల్లయ్య,బత్తుల వెంకటస్వామి,జర్పు రాజేష్, సునావత్ సూర్య, తూము బా బు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, దేవుండ్ల కృష్ణయ్య,సిపిఐ మండల్ నాయకులు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



## సాంకేతిక ప్రగతి విద్యతోనే అభివృద్ధి..

**పారుపల్లి విజయలక్ష్మి**

*కొణిజర్ల జనవరి 09 ప్రభాత వార్త:*

విద్యార్థుల్లో సాంకేతిక,సృజనాత్మక నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేయాలనే ఉన్నత లక్ష్యంతో మైస్పార్క్ అకాడమీ, నోవేషన్ లెర్నింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో స్థానిక విజయ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన హ్యాకథాన్ కార్యక్రమం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో 100 టీములచొప్పున విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, వెబ్,మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ వంటి వివిధ డొమైన్స్‌లో విద్యార్థులు కోడింగ్ ఆధారిత ప్రాజెక్టులను అభివృద్ధి చేశారు. వాస్తవ జీవిత సమస్యలకు పరిష్కారాలు చూపేలా రూపొందించిన వారి ప్రాజెక్టులు న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకోగా, ఉత్తమ కోడింగ్ ప్రతిభ కనబరిచిన విజేత రేవంత్ టీం కు, రన్నర్ ఎండీ ఇర్ఫాన్ టీంకు అచీవర్స్ వెంకట ఉమా మహేష్ టీమ్కు్ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.ఇందులో పాల్గొన్న నోవేషన్ లెర్నింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ స్వాతి రుషీత మాట్లాడుతూ, హ్యాకథాన్‌లు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంచేందుకు ఎంతో దోహదకరమని తెలిపారు.అనంతరంమై స్పార్క్ అకాడమీ సీఈఓ కవిత పారుపల్లి యెర్ర మాట్లాడుతూ, నేటి విద్యా వ్యవస్థలో థియరీతో పాటు ప్రాక్టికల్ లెర్నింగ్ ఎంతో అవసరమని, హ్యాకథాన్‌ల వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కొత్త ఆలోచనలను ఆవిష్కరించగలరని అన్నారు. విద్యార్థులు టెక్నాలజీని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ ఇంజినీరింగ్ కాలేజ్ వైస్ చైర్‌పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ,సాంకేతిక ప్రగతితో కూడిన విద్యతోనే విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి బాటలు వస్తాయనే ఆలోచనతోనే సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెరగడంలో హ్యాకథాన్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా కవిత పారుపల్లి యెర్ర, స్వాతి రుషీత, ఉదయ్ మ రవి వ్యవహరించగా, పలువురు స్టూడెంట్ కోడింగ్ క్లబ్ సభ్యులు కార్యనిర్వాహణ చేసినారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్,పలు విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిధుల కోసం ఎదురుచూపులు...!

**పల్లె అభివృద్ధికి పక్కా ప్రణాళికతో సర్పంచులు.**

**రెండేళ్లుగా పాలక వర్గం లేక నిలిచిపోయిన నిధులు.**

**పాలక మండలి కొలువు దీరడంతో నిధుల విడుదలకు అవకాశం.**

*ఏన్కూరు,జనవరి 09, ప్రభాత వార్త :*

రెండేళ్లుగా పాలకవర్గం లేక ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో సమ స్యలు పేరుకుపోయాయి.పాలకవర్గాలు లేక ప్రభుత్వాలు గ్రామపంచాయతీ లకు నిధుల విడుదలను నిలిపివేయడంతో ఖాతాలు ఖాళీగా మారాయి.గ్రా మపంచాయతీ కార్యదర్శులే సొంత డబ్బులు ఖర్చు చేసి..గ్రామపంచాయతీ లను నడిపించారు.ఇటీవల గ్రామ పంచాయతీలకు ఎన్నికలకు పూర్తికాగా పా లక వర్గాలు బాధ్యతలు చేపట్టాయి..కొత్తగా ఎన్నికైన సర్పంచులు సమస్యల పై దృష్టి సారించారు.ఉత్సా హంగా పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. అయితే ఖాళీ ఖాతాలు వారి అడుగులకు సంకెళ్లు వేస్తున్నాయి.ప్రస్తుతానికి సొంత డబ్బులు ఖర్చు చేస్తూ చిన్న చిన్న హామీలు నెరవేరుస్తున్నారు.పాలనా గాడిలో పెట్టేలా.. గత నెలలో మూడు విడతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా..సర్పంచులు..వార్డుసభ్యులు బాధ్యతలు చేపట్టారు. రెండేళ్ల క్రితం సర్పంచుల పదవి కాలం ముగియగా.. ప్రభుత్వం ఎన్నికలకు వె ళ్లకుండా ప్రత్యేక అధికారులను నియమించింది.ప్రత్యేక అధికారులు పాలన ను గాలికి వదిలేసి..సమస్యలు పట్టించుకోలేదు.దీంతో ప్రజలు అనేక ఇబ్బం దులకు గురయ్యారు.కేవలం మల్టీపర్పస్ కార్మికులతో పాశుద్ధ్య పనులు చే యించడ ము..మినహా ఇతర పనులు ముందుకు సాగలేదు.అంతర్గతరోడ్లు.. ప్రధాన రహదారులకు మరమ్మతులు లేక అడుగడుగునా గుంతల మయం గా మారాయి.త్రాగునీటి సరఫరాను సక్రమముగా చేపట్టేందుకు పైపులైన్లు మ రమ్మతులు..గ్రామాలలో వీధి దీపాల ఏర్పాటు..ఇతరత్రా పనులు కూడా అం తంత మాత్రంగానే జరిగాయి.తప్పని సరి పరిస్థితుల్లో పంచాయతీ కార్య ద ర్శు లే జేబు నుంచి సొంత డబ్బులతో లక్షల్లో ఖర్చు చేసి సమస్యలు పరిష్క రించారు.ఖాతాలలో నిధులు లేకపోవడంతో వారికి ఆర్థిక ఇబ్బందులు తప్ప లేదు.ఎట్టకేలకు నూతన పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టి పల్లె పాలనను గా డిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తిస్తూ పరి ష్కరించేలా ముందుకు సాగుతున్నారు.ఎన్నికలకు ఖర్చు తడిసి మోపెడు కా గా..అప్పులు చేసి ప్రజ లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు నానా తం టాలు పడుతున్నారు. గ్రామపంచాయతీలకు ఎస్.ఢీ.ఎఫ్ నిధులు..గ్రామాలలో ఎన్నికల సందడి పూర్తి కావడంతో గ్రామపంచాయతీల రూపురేఖ లు మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.నిధుల కొరతను తీర్చేందుకు గ్రామపంచాయతీలకు ఎస్.ఢీ.ఎఫ్ నిధులు మంజూరు చేయనున్నట్లు ఇటీవ ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో కొత్తగా పాలక వర్గాలు చే పట్టిన సర్పంచులకు ఆదిలోనే తీపి కబురు అందించింది.రాష్ట్రం నుంచి నిధు లు మంజూరు అయితే అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు వీల వుతుంది.మేజర్ గ్రామాలకు 10 లక్షల రూపాయలు..చిన్న గ్రామాలకు 5 లక్ష ల రూపాయలు చొప్పున జనవరిలో అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటి ంచారు.గ్రామాలకు మళ్లీ పా త రోజులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజ లు భావిస్తున్నారు.పాలక వర్గాలు కొలువు దీరడంతో కేంద్ర..రాష్ట్ర ఆర్థిక సం ఘం నిధులు సైతం మంజూరు అయ్యే అవకాశం ఉంది. వీటితోపాటు సాధా రణ..ఉపాధి హామీ..గ్రామపంచాయతీ పరిధిలో పన్నుల వసూలు ద్వారా ఆ దాయం సమకూరనుంది.కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ పరిధిలోని జనా భా ఆధారంగా ఒక్కొక్క వ్య క్తికి ఏడాదికి..618. రూపాయలు చొప్పున నిధు లు విడుదల చేస్తుంది.గతంలో కేంద్రం నిధులను..రాష్ట్ర ప్రభుత్వానికి అందిం చేది.అక్కడ నుంచి పంచాయతీలకు చేరేది.కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వమే నేరుగా గ్రామపంచాయతీల కు నిధులను విడుదల చేస్తోంది.రెండేళ్ల కాలాని కి సంబంధించి పెండింగ్ నిధులు మొత్తం గ్రామపంచాయతీలకు అందించను న్నాయి.గతంలో మాదిరిగానే ఈసారి కూడా సర్పంచ్..ఉప సర్పంచ్లకు చెక్ ప వర్ అధికారం ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు బ్యాంకులు..ట్రెజరీ లతో కొత్త సర్పంచులు..ఉపసర్పంచుల సంతకాలు మార్చే పనుల్లో నిమగ్న మయ్యారు.



# కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు పార్టీని ముందుకు తీసు కెళ్తాయి.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ఇరవై శాతం స్థానాలు ఇవ్వాలి.**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి**

*ఏన్కూరు,జనవరి 09, ప్రభాత వార్త :*

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పార్టీని ముందుకు తీ సుకెళుతున్నాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు.భద్రాద్రి..కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా.. మండల కేం ద్రమైన ఏన్కూరులో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వర రావుఆధ్వర్యంలో జక్కడి శివ చరణ్ రెడ్డికి స్వాగతం పలికి శాలువాతో సన్మా నించారు.ఈ సందర్భంగా జక్కడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తీసుకెళ్లడం జరిగిందని..రాబోయే స్థానికసంస్థల ఎన్నికలలో మున్సిపల్..ఎన్నికలలో యు వ కాంగ్రెస్ నాయకులకు..సభ్యులకు 20 శాతం స్థానాలను సీట్లు ఇచ్చి ప్రోత్స హించాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..పీసీసీ అధ్యక్షుడు మ హేష్ కుమార్ గౌడ్ దృష్టి తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు.ఈనిర్ణయ ము వల్ల కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే కాకుండా..కొ త్త ఆలోచనలు..యువశక్తిని స్థానిక పాలనలో తీసుకురావచ్చని ఆయన అ న్నారు.ఇది యువ నాయకత్వానికి అవకాశాలు కల్పించి.యువతను ముం దుకు నడిపించాలని ఆయన కోరారు.యూత్ కాంగ్రెస్ పూర్తి బాధ్యతతో ఈ అవకాశాన్ని వినియోగించుకుంటుందని ఆయ న స్పష్టం చేశారు.ఇటీవల జ రిగిన సర్పంచ్ ఎన్నికల్లో 300 మంది యూత్ కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచు లుగా ఎన్నిక కావడం జరిగిందని..ఎనిమిది వందల మంది యూత్ కాంగ్రెస్ లీ డర్లు..వార్డ్ మెంబర్ లుగా గెలిచారని ఆయన తెలిపారు.రానున్న స్థానిక సం స్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం తగు సూచనలు.. సలహాలు ఇవ్వడం జరిగిం దని శివ చరణ్ రెడ్డి తెలిపారు.తెలంగాణ అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి చూపుతున్న నిబద్ధత లక్షలాది మంది యువతకు ప్రేరణగా నిలుస్తుం దని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీతో ప్రతి కార్యక్రమంలో కూడా యూత్ కాంగ్రెస్ క్రమశిక్షణతో నిలబడి..అసెంబ్లీ ఎన్నికల సమయంలో యువ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు చేకూర్చే విధంగా కృషి చేశారని ఆ యన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు వెజెండ్ల సాయికుమార్,రేపల్లెవాడ గ్రామ సర్పంచ్ అజ్మీర సురేష్,కాంగ్రెస్ నాయకులు నిమ్మల నరేందర్,పంతగాని నరే ష్,సామేలు,ప్రకాష్,సీనియర్ జ ర్నలిస్టు గుగులోతు బావు సింగ్,నాయక్ న రేష్,కిషోర్,రాము,కృష్ణ,తదితరు లు పాల్గొన్నారు.



# బ్రిలియంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం అలవాడాలి**

**మన సాంప్రదాయాలను పిల్లలకు తెలపాలి**

**కరస్పాండెంట్ మల్లె**

*కారేపల్లి జనవరి 9 ప్రభాతవార్త*

విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం అలవాడాలని మన ఆచార సాంప్రదాయాలను పిల్లలకు తెలపాల్సిన అవసరం ఉందని బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గలబ్రిలియంట్ స్కూల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు: ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు వేసిన రంగురంగుల ముగ్గులు, విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను చిన్న వయసులోనే పిల్లలకు తెలియజేయాలి. విద్యతో పాటు సంస్కారాలు కూడా అవసరం అన్నారు. సంక్రాంతి వంటి పండుగలు కుటుంబ విలువలు, ఐక్యతను చాటి చెబుతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, నరేష్, జ్యోతి, ఉమారాణి, మోనిక, ముస్తాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సంక్రాంతి సంబరాలను ఉత్సా హంగా జరుపుకున్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి**

**టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి రాంనారాయణ**

*కారేపల్లి జనవరి 9 ప్రభాతవార్త*

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజయు లక్ష్యమని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి గంగమ్మ గుడి వద్ద గల కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం టీయూడబ్ల్యూజే మండల మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్టంలో టీయూడబ్ల్యూజే కి సంబంధించి మొదటి మండల మహాసభ కారేపల్లి లో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యూనియన్ను బలోపేతం చేసేందుకు మండల కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. ఐక్యతతో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు జర్నలిస్టులు తమ ప్రధాన సమస్యలను పరిష్కరించుకోవడంలో ఐజ యు ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం కొనసాగిస్తుందన్నారు అర్హులైన ప్రతి ఒక్క విలేఖరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎన్నో సమస్యల పరిష్కారానికి విలేకరులు చేస్తున్న కృషిని కొని ఆడారు. సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు అదేవిధంగా జర్నలిస్టులకుఅన్ని ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటుఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించాలన్నారు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్ట తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసరావుజిల్లా ఉపాధ్యక్షులు తాత శ్రీనివాసరావు గారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఏపూరి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కొత్తూరు శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి బానోత్ బాలు సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు గూగులోత్ కళ్యాణ్ సురేష్ నాగేశ్వరావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు




# దొండపాటి వెంకయ్య స్మరణతో ఆర్థిక సాయం..

*కొణిజర్ల జనవరి 09 ప్రభాత వార్త:*

బాధిత కుటుంబాలకు దొండపాటి వెంకయ్య స్మరణలో (జ్ఞాపకార్థం) ఆయన మనవడు దొండపాటి సూర్యచంద్ర ఆర్థిక సాయాన్ని శుక్రవారం



అందించారు.. ఇటీవల మృతి చెందిన పోతగాని శివ కుటుంబ సభ్యులకు రూ. 10000 అందించారు.. రొంటె కనకయ్య పిడుగుపాటుకు గురై గతంలో మృతి చెందగా అతని భార్య రాధమ్మకు రూ:5000, గుదె రమణ కుమార్తె అయిన దివ్యాంగురాలుకి వీల్ చైర్ ను అందించారు.. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఉంటే ఈ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు..

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.ఎస్.నాగేశ్వరరావు డిమాండ్.**

*ఏన్కూరు,జనవరి 09, ప్రభాతవార్త :*

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డి.ఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ..మండల పరిధి లోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ కమిటీ జాక్టో ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షులు బి. రాంచంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్య దర్శి డి.ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ..సీనియర్ ఉపాధ్యాయులకు ఉ పాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ..ప్రభుత్వ వి ద్యకు నష్టం కలిగించే జాతీయ విద్యా విధానాన్ని(ఎన్.ఈ.పి)రద్దు చేయాలని పాఠశాల మూసివేత విలీనాలను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్సీ ఎస్..సిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని..స మాన పనికి సమాన వేతనం ఇవ్వాలని..ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎమ్మె ల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని ఆయన కోరారు.సుప్రీంకోర్టు తీర్పు వచ్చి నాలుగు నెలలు గడిచిన కేంద్ర ప్రభుత్వం గానీ..జాతీయ విద్యా మండ లి (ఎన్సీ.టీ.ఈ) గానీ ఏమాత్రం స్పందించకుండా మోనంగా ఉండడాన్ని తీవ్ర ముగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. 2010 కంటే ముందు నియామ కమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నిచ్చినట్లు నోటిఫికేష న్ లో పేర్కొన్న ఎన్సీ.టి.ఈ సుప్రీంకోర్టుకు ఆ విషయాన్ని తెలియజేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.తీర్పు ప్రకారం రెండేళ్లలో టెట్ పాస్ కాకపోతే లక్షలాది మంది ఉపాధ్యాయులను కోలుపోవలసి వస్తుందని.. దాని వలన వేలాది పాఠశాలలు మూతపడి..పేద విద్యార్థులకు విద్య దూర మయ్యే ప్రమాదం దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్ర భుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించి ఆర్టిక ల్ 23 సవరించి ఉపాధ్యాయులకి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆ యన కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడు పుల్లయ్య,మండల ఉపాధ్యక్షులు శ్రీదేవి,జే.పుల్లయ్య,కోశా ధికారి నరసింహారావు,సీనియర్ ఉపాధ్యాయులు శంకర్ రావు,రాఘవరావు, శ్యాం కుమార్, రమణమ్మ,సింగ్యా,రమే ష్,నాగేశ్వరరావు,రవి,నాగేశ్వరరావు, చంద్ర ప్రకాష్,హతిరాం,శ్యామల,ఉషశ్రీ,సౌందర్య,పి.శ్రీనివాస్,తదితరులు పా ల్గొన్నారు.

